కీలక సమాచారం కోసం ప్రయత్నాలు 2

మరో దఫా ఐటీ విచారణ 16

ఈనాడు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం 29 ఆగస్టు 2017 పేజీలు 16



మర్రిపాడు మండలం ఇర్లపాడు రెవెన్యూ పంచాయతీ పరిధిలో సుమారు 420 ఎకరాల ప్రభుత్వ భూమిని 15 మంది వ్యక్తులకు కట్టబెట్టారు. అధికారి ప్రమేయం లేకుండానే జరిగిందా?

మండలంలోని పడమటినాయుడుపల్లిలో 140 ఎకరాల ప్రభుత్వ భూమికి అడ్డగోలుగా పట్టాలు. వాటిని అడంగల్‌లో నమోదు చేయించారు. రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండా ఇది సాధ్యమేనా?

రెండు సంఘటనలు రెండేళ్ల వ్యవధిలో జరిగాయి.

దస్త్రాలు పోయాయి.. ఏం చేస్తాం!

- వందల ఎకరాల ప్రభుత్వ భూములు మాయం
- నిఘా విభాగానికే దొరకని సమాచారం
- రికార్డులు లేవంటూ సమాధానం
- ప్రభుత్వానికి నివేదిక పంపే పనిలో అధికారులు

ఈనాడు, నెల్లూరు

రెవెన్యూ రికార్డులను అధికారులు ఇష్టారాజ్యంగా మార్చేస్తున్నారు. అడ్డగోలుగా ప్రభుత్వ భూములను ధారాదత్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రికార్డులు ఎడా పెడా మార్చేస్తున్నారు. ఇద్దరు తహశీల్దార్లను విధుల నుంచి తప్పించి చర్యలు తీసుకున్నారు. అంతటితో విషయం ముగిసినట్లేనా? ఇది ఒక్క చోట కాదు. ఇప్పటికే నాలుగైదు మండలాల్లో అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే రికార్డులు భద్రమేనా? అసలు రెవెన్యూ కార్యాలయాల్లో రికార్డులు కచ్చితంగా ఉన్నాయా? ఇది మొత్తం కుంభకోణం వెనుక అసలు మతలబు. వివరాలు తెలుసుకుంటే విస్తుపోవాల్సిందే! ఒక్క మర్రిపాడు మండలంలోనే కాదు. ఆత్మకూరు, రాపూరు, వింజమూరు, దుత్తలూరు, సీతారామపురం మండలాల్లో అడ్డగోలుగా రికార్డులను తారుమారు చేశారు. ఇవి జిల్లాలో జరిగిన భూ కుంభకోణానికి సాక్ష్యంగా ఉన్నాయి.

మర్రిపాడులో.. రికార్డులే లేవట!

వందల ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా చేతులు మారాయి. రెవెన్యూ రికార్డుల్లో కూడా పేర్లు చేర్చారు. ఇంత పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగితే అధికారుల ప్రమేయం లేకుండా ఉంటుందా? రెండు సంఘటనలకు సంబంధించి రెవెన్యూ అధికారులు చెప్పే సమాధానం చూస్తే విస్తుపోవాల్సిందే. భూములకు సంబంధించిన దస్త్రాలు అసలు కార్యాలయం నుంచే మాయం చేశారు. అక్రమాలకు సంబంధించి విచారణకు వెళ్తే కనీసం తెల్ల కాగితం కూడా కనిపించలేదు. వందల ఎకరాల భూములకు యాజమాన్య హక్కు పత్రాలను సృష్టించి వాటిని అడంగల్‌లో కూడా చేర్చారు. అప్పట్లో ..7లో





నంద్యాలలో తెదేపా విజయం సందర్భంగా నగరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ద్విచక్రవాహన ర్యాలీ (అంతరచిత్రం) అమరావతిలో మంత్రి సోమిరెడ్డికి కేకు తినిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు



11

నెల్లూరు: స్మగ్లర్ల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగలు, నాటు తుపాకులు, వాహనాలు

నాణ్యత నవ్వుతోంది

'నాణ్యతతో పని లేదు భవనం నిర్మించాం' అనిపిస్తే చాలు అన్నట్లుగా జిల్లాలో అంగన్‌వాడీ భవనాల పనులు జరుగుతున్నాయి. నిధులు ఒకే సారి ఇవ్వక పోవడం, ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉండటంతో ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారు. కొన్ని చోట్ల ఏళ్ల తరబడి పనులు అసంపూర్తిగా ఉండటంతో రూ.కోట్లు ఖర్చు చేసినా లక్ష్యం నెరవేరని పరిస్థితి నెలకొంది.అంగన్‌వాడీ భవనాల పనుల్లో లోటుపాట్లపై 'న్యూస్‌టుడే' కథనం.

- నాసిరకం కలప, స్టీల్ వినియోగం
- తగిన పాళ్లలో కలపని సిమెంట్, ఇసుక
- కొరవడిన పర్యవేక్షణ
- ఎక్కడికక్కడ అసంపూర్తి
- జిల్లాలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణం తీరిదీ



నాయుడుపేట మండలం కాపులూరులో నాణ్యత లేకుండా నిర్మించిన అంగన్‌వాడీ భవనం

నాయుడుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో మహిళా శిశు సంక్షేమశాఖ పరిధిలో 652 అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం శిశు సంక్షేమశాఖ, జాతీయ ఉపాధి హామీ, నాబార్డు, ఏపీఐపీ వంటి పథకాల కింద రూ. 43. 26 కోట్లు మంజూరు చేశారు. ఒక్కో భవనానికి రూ. 6. 50 లక్షల నుంచి రూ. 7లక్షల వరకు ఖర్చు చేయాలని నిర్ణయించారు. భవనాల పనుల్లో కొన్నింటిని మొదట పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇటీవల మరికొన్ని పనులను గృహనిర్మాణశాఖకు చెందిన ఇంజినీరింగ్ విభాగానికి అప్పగించారు. పనులన్నీ గ్రామ స్థాయిలో సర్పంచులు, స్థానికంగా ఉన్న గుత్తేదారులు నామినేషన్ పద్ధతిలో దక్కించుకొని మొదలు పెట్టారు.

అరకొరగా నిధుల కేటాయింపు : ఒక్కో భవనాన్ని సుమారు తొమ్మిది అంకణాల్లో నిర్మించాల్సి ఉంటుంది. ఇంజినీరింగ్ శాఖకు చెందిన ..7లో

జిల్లాలో అంగన్‌వాడీ భవనాల పురోగతి ఇలా

పథకం	భవనాల సంఖ్య	కేటాయించిన నిధులు (రూ. కోట్లలో)
ఐసీడీఎస్	148	10.50
ఉపాధి హామీ		
ఏపీఐపీ	476	30.94
నాబార్డు	28	1.82



దుగరాజపట్నం రెవెన్యూ పరిధిలోని సీజేఎఫ్‌ఎస్ భూముల్లో ఇతరులు సాగు చేస్తున్న రొయ్యల గుంతలు

పేదల భూముల్లో పెద్దల సాగు

- రొయ్యల గుంతలుగా అసైన్డ్ , సీజేఎఫ్‌ఎస్ పొలాలు
- నిబంధనలకు విరుద్ధం
- ఇచ్చేది తక్కువ లీజు
- మామూళ్ల మత్తులో రెవెన్యూ అధికారులు

వాకాడు, న్యూస్‌టుడే

జిల్లాలోని కావలి, బోగోలు, అల్లూరు, విడవలూరు, ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, ముత్తు కూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో సుమారు 50 వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. పదేళ్లుగా విచ్చలవిడిగా తీర గ్రామాల్లో సాగు చేపట్టారు. ఇందులో సుమారు 15 వేల ఎకరాల సీజేఎఫ్ఎస్, అసైన్‌మెంట్ భూముల్లో రొయ్యలసాగు జరుగుతోంది. అసలైన లబ్ధిదారులు వాటిలో లేకుండా ఏళ్ల తరబడి ఇతరులకు లీజులకు ఇచ్చేశారు. ఇటీవల ప్రభుత్వ భూములకు లీజు ధరలు పెరిగాయి. పట్టా, ప్రభుత్వ, పొరంబోకు భూములను సైతం పెద్దలు కొందరు ఆక్రమించడంతో రొయ్యల సాగుకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది.

చట్టం చెబుతోంది ఒకటి... జరుగుతోంది మరొకటి

రెవెన్యూ చట్టం ప్రకారం భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వం భూములను పంపిణీ చేసింది. వీటిని ఇతరులకు ఇవ్వకూడదు. అమ్మకూడదు. ఎవరూ కొనుగోలు చేయకూడదు. లబ్ధిదారులు ఆర్థిక వనరులు ..2లో

కీలక సమాచారం కోసం ప్రయత్నాలు

ములాఖత్‌కు జైలుకు వెళ్లిన పోలీసులు

బెట్టింగ్ కేసులో కొనసాగుతున్న విచారణ

పోలీసుల అదుపులో విజయవాడ బుకీలు

రూప్‌కుమార్‌ను ప్రశ్నించిన అధికారులు

ఈనాడు – నెల్లూరు

బెట్టింగ్ కేసు విచారణ కొనసాగుతోంది. నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని రెండు విడతలుగా విచారణకు పిలిపించిన పోలీసులు తదుపరి వ్యూహంపై గురి పెట్టారు. బెట్టింగ్ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక పోలీసు బృందాలు తమపని చేస్తూ వెళ్తున్నాయి. కేవలం జిల్లాలో ఉన్న వారినే కాకుండా ఇతర జిల్లాల్లో ప్రమేయం ఉన్న సబ్ బుకీలను కూడా తీసుకువస్తున్నారు. విచారణలో భాగంగా లభించిన సమాచారం మేరకు.. ఇతర జిల్లాలకు ప్రత్యేక బృందాలు వెళ్తున్నాయి. అక్కడి నుంచి పలువురు సబ్ బుకీలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇదే కోణంలో గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి సబ్‌బుకీలను కీలక సమాచారం సేకరణ కోసం తీసుకు వచ్చినట్లు తెలిసింది.

అంతుపట్టని విచారణ

బెట్టింగ్ కేసులో విచారణలో ముందుకు వెళ్తున్న కొద్దీ కొత్త కోణాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. దీంతో వాటికి సంబంధించిన సమాచారం కోసం పోలీసు బృందాలు వెళ్లాల్సి వస్తోంది. సమాచారం అనంతంగా ఉండటంతో.. కేసును ఎక్కడికి ముగించాలనే దానిపై పోలీసు అధికారులకే అంతుపట్టని విధంగా మారింది. ఇదే కేసులో నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పట్టణ ఎమ్మెల్యే అనీల్‌కుమార్‌యాదవ్‌లకు సీఆర్‌పీసీ సెక్షన్ 160 కింద నోటీసులు జారీ చేసి.. విచారణకు పిలిపించారు. శ్రీధర్‌రెడ్డిని ఇప్పటికే రెండు విడతలుగా విచారించారు. అనీల్‌కుమార్ విచారణ తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలకు సంబంధించి పోలీసులు అడిగిన ప్రశ్నలకు కీలక ఆధారాలను సేకరించే దిశగా పోలీసులు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది.

- రెండు దఫాలుగా గ్రామీణ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని విచారించి.. మొత్తం విచారణను వీడియో రికార్డింగ్ చేయించారు. దీంతో ప్రశ్నలకు సంబంధించిన ఆధారాలను సేకరించే పనిలో పోలీసు బృందాలు ఉన్నట్లు సమాచారం.
- కేసు విచారణలో భాగంగానే విజయవాడలోని ఒక హోటల్‌లో అద్దె గదులకు సంబంధించిన వివరాలను ఆరా తీస్తున్నారు. ఈ మేరకు విజయవాడకు సంబంధించిన నలుగురు సబ్ బుకీలను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. అద్దె మొత్తాన్ని కృష్ణసింగ్ పంపినట్లు పోలీసులకు సమాచారం అందింది. అద్దె గదులు ఎవరి కోసం తీసుకున్నారనే దానిపై కూడా కొంత ఆరా తీస్తున్నారు.
- ఎమ్మెల్యేల పేరిట ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలు.. లావాదేవీలను ఇప్పటికే తెప్పించారు. ఇవే కాకుండా బెట్టింగ్ కేసులో ఎమ్మెల్యేలకు సన్నిహితంగా ఉన్న కొందరికి సంబంధించిన బ్యాంకు ఖాతాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.
- పట్టణ ఎమ్మెల్యే అనీల్‌కుమార్‌కు బంధువు రూప్‌కుమార్ యాదవ్‌ను సోమవారం నాలుగోపట్టణ పోలీసు స్టేషన్‌కు పిలిపించి విచారించారు. 2014లో కృష్ణసింగ్ నుంచి రూ.5 లక్షలు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో అనిల్‌కు ఎలాంటి ప్రమేయం లేదని రూప్‌కుమార్ చెప్పారు. కొద్ది సేపు ప్రశ్నించి.. వాంగ్మూలాన్ని నమోదు చేసుకుని పంపించారు.

అనధికారిక ములాఖత్ కోసం పోలీసులు

జిల్లా జైలులో ఉన్న కొందరు బుకీల కోసం సీసీఎస్ పోలీసులు ములాఖత్ కోసం వెళ్లినట్లు తెలిసింది. అధికారికంగా దరఖాస్తు చేయకుండా.. వారితో మాట్లాడటానికి ప్రయత్నించారు. జైలు నిబంధనల ప్రకారం కుదరకపోవటంతో వెనుతిరిగి వచ్చినట్లు సమాచారం. జైలు సిబ్బంది కూడా అధికారికంగా దరఖాస్తు లేకుండా ఖైదీలతో మాట్లాడించటానికి ఇష్టపడలేదు. మరోవైపు మరింత సమాచారం సేకరణ కోసం పోలీసు కస్టడీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలో మరోసారి పోలీసు కస్టడీకి తీసుకునే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ప్రస్తుతం బుకీలతో కచ్చితంగా మాట్లాడితే.. ఎమ్మెల్యేల విచారణకు సంబంధించి మరింత సమాచారం వస్తుందన్న కోణంలో పోలీసులు ఆలోచిస్తున్నారు.

- మరోవైపు ఒక వైకాపా ఎమ్మెల్యేకు ప్రధాన అనుచరుడుగా ఉన్న విష్ణువర్ధన్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అతని నుంచి కూడా కృష్ణసింగ్‌తో ఉన్న ఆర్థిక లావాదేవీలను సేకరిస్తున్నారు. ఇది ఎటువంటి మలుపు తిరుగుతుందనే దానిపై కూడా ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

డెంగీతో చిన్నారి మృతి

చింతవరం (చిల్లకూరు), న్యూస్‌టుడే : మండలంలోని చింతవరం గ్రామానికి చెందిన ఏడేళ్ల చిన్నారి డెంగీతో సోమవారం మృతి చెందింది. మూడురోజుల క్రితం తీవ్రమైన జ్వరం రావడంతో స్థానికంగా ఉన్న ఆర్‌ఎంపీ వైద్యుడి వద్ద తల్లిదండ్రులు చికిత్స చేయించారు. నయం కాకపోవడంతో గూడూరులోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయినా ఫలితం లేకపోవడంతో నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. తీరప్రాంత గ్రామాల్లో దాదాపు 200 మంది వరకూ జ్వరపీడితులున్నారని స్థానికులు చెబుతున్నారు. చింతవరంలో 24గంటలు వైద్యసేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని స్థానికులు ఆరోపించారు. గత్యంతరంలేక వైద్యం కోసం స్థానికంగా ఉన్న ఆర్‌ఎంపీ, పీఎంలను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన చెందారు. చింతవరం గ్రామంలో డెంగీ బారిన పడిన 15 మంది నెల్లూరు, చెన్నై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని వివరించారు.

పేదల భూముల్లో పెద్దల సాగు

● వాకాడు మండలం కొండూరు గ్రామంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం సుమారు 60 ఎకరాల సీజేఎఫ్‌ఎస్ భూములను పంపిణీ చేసింది. ప్రస్తుతం ఆ భూములు ఇతరులకు వేలాది రూపా యలతో ఏళ్ల తరబడి లీజుకు ఇచ్చారు. బడా ఆక్వా రైతులు లోతుగా బోర్లు వేసి ఈ భూముల్లో రొయ్యలసాగు చేస్తున్నారు. నిరుపేదలకు భూములు చూపించి వాటి ద్వారా వారి కుటుంబ జీవనాన్ని కొనసాగిస్తూ ఆర్థికంగా పరిపుష్టిగా ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఈ భూముల్లో లబ్ధిదారులు తప్ప ఇతరులు ప్రవేశించకుడదని, నిబంధన, చట్టం ఉన్నా ఆ దిశగా జిల్లాలో ఎక్కడా జరగడం లేదు.

● చిట్టమూరు మండలం ఆరూరు రెవెన్యూ పరిధిలో అసైన్‌మెంట్, సీజేఎఫ్‌ఎస్ భూములు 1200 ఎకరాలను ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు గతంలో పంపిణీ చేసింది. ప్రస్తుతం ఆ భూములు రొయ్యల సాగుకు అనువుగా ఉండడంతో మండలంలో ఇతర ప్రాంతాలకు చెందిన కొందరికి ఎకరా రూ.25 వేలు చొప్పున ఏడాదికి లీజుకు ఇచ్చారు. ఈ భూముల్లో దర్జాగా ఆక్వా సాగుదాం॰లు రొయ్యల గుంతలను ఏర్పాటు చేశారు. ఇటీవల గూడూరు ఆర్డీవో అరుణ్‌బాబు గ్రామానికి వచ్చి పరిశీలించి ఈ భూముల్లో లబ్ధిదారులే ఉన్నారా, ఇతరులు ఎవరైనా ఉన్నారా అంటూ ఆరా తీశారు. అక్కడి నాయకులు లబ్ధిదారులే ఉన్నారంటూ సమాచారం ఇచ్చారు.

● చిల్లకూరు మండలంలోని తిక్కవరం, అంకులపాటూరు, ఏరూరు రెవెన్యూ గ్రామాల్లో సుమారు 500 ఎకరాలను ఏడాదికి ఎకరా రూ.50 వేలు చొప్పున కొందరు భూస్వాములకు లీజులకు ఇచ్చేశారు. ఎక్కడా అసలైన లబ్ధిదారులు సాగు చేయడం లేదు.

(మొదటిపేజీ తరువాయి) పెంపొందించుకొనేందుకు ఏ సాగునైనా చేపట్టవచ్చు. జిల్లాలోని పలు మండల॰ల్లో ఆ పరిస్థితి కనపడడం లేదు. చిట్టమూరు మండలంలోని ఆరూరు రెవెన్యూ పరిధిలో 1,200 ఎకరాల్లో సీజేఎఫ్‌ఎస్, అసైన్‌మెంట్ భూములు ఎస్సీ, ఎస్టీలకు పంపిణీ చేశారు. ఆ భూములను ప్రస్తుతం కొందరు బడా రైతులకు ఎకరా రూ.25 వేలు చొప్పున మొదటి ఏడాది లీజుకు ఇస్తు న్నట్లు లబ్ధిదారులు స్వయంగా వారి నుంచి లిఖితపూర్వకంగా రాయించుకొన్నారు. అందుకు రెవెన్యూ వారిని ఎవరైనా ప్రశ్నిస్తే ప్రభుత్వం ఈ భూముల్లో రొయ్యలసాగు చేపట్టవచ్చుని ఇచ్చిందని సమాధానం ఇస్తూ ఆక్వా రైతుల వద్ద మామూళ్లు తీసుకొన్నట్లు సమాచారం.

నోటీసులతో సరి : ప్రభుత్వ, సీజేఎఫ్‌ఎస్, అసైన్‌మెంట్, పొరంబోకు, ప్రభుత్వ భూముల్లో కొందరు దొడ్డిదారిన రొయ్యల సాగు చేస్తున్నా వీఆర్వోలు తెలిసీ తెలియనట్లుగా వ్యవహరిస్తూ పేరుకు మాత్రం వారికి నోటీసులు ఇస్తున్నారు. తర్వాత ఎలాంటి చర్యలు లేకుండా ఉండేలా వీఆర్వో నుంచి ఆర్ఐ, తహసీల్దార్ వరకు ముడుపులు తీసుకొంటున్నట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో ఎక ౧డా ఆక్రమిత భూములపై చర్యలు తీసుకొన్న దాఖలాలు కానరావడం లేదు.

జిల్లాలో మరికొన్ని చోట్ల సీజేఎఫ్‌ఎస్, అసైన్‌మెంట్ భూములను నేటికీ అసలైన లబ్ధిదారులకు అధికారులు చూపలేదు. స్థానిక రెవెన్యూ అధికారుల ప్రమేయంతో కొందరు భూస్వాములు ఆక్రమించి దర్జాగా రొయ్యలసాగు చేస్తున్నారు. అసలు లబ్ధిదారులకు ఆ భూములు ఎక్కడ ఉన్నాయో తెలియదు.

చర్యలు తీసుకొంటాం

– వెంకటసుబ్బయ్య, జిల్లా రెవెన్యూ అధికారి

పేదలకు ప్రభుత్వం ఇచ్చిన సీజేఎఫ్‌ఎస్, అసైన్‌మెంట్ భూముల్లో ఇతరులు లీజుకు తీసు॰కుని రొయ్యల సాగు చేయరాదు. అలా జరిగితే చర్యలు తప్పవు. వాస్తవ లబ్ధిదారులే సాగు చేసుకోవాలి. విచారించి చర్యలు తీసుకొంటాం.

సమాచార స్రవంతి

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	90
రిటైల్	105
లేయర్	82
బ్రాయిలర్స్	147
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	173
లేయర్ మాంసం	140
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	100
లేయర్	82
బ్రాయిలర్స్	164
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	192
లేయర్ మాంసం	140

బంగారం ధరలు

గ్రాము ధర	రూ. 2802
సవర ధర	రూ. 22,416
వెండి కిలో	రూ. 42,200
వెండి గ్రాము	రూ. 42.20

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు	
సన్నవి	రూ॥ 2,000
పెద్దవి	రూ॥ 4,000
పొదలకూరు	
సన్నవి	రూ॥ 1,000
పెద్దవి	రూ॥ 2,000

- వెంకటగిరి - నాయుడుపేట రోడ్డులోని మోడల్ స్కూలు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా అటవీ ప్రాంతం నుంచి 240 కేజీల బరువైన 13 ఎర్రచందన దుంగల్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దీని విలువ రూ.13.50లక్షలు.
- ఇటీవల వెంకటగిరి మండలం వల్లివేడు సమీపంలో నీళ్ల ట్యాంకరులో అక్రమంగా తరలిస్తున్న 24 ఎర్రచందనం దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదే రోజు డక్కిలి మండలం చీకిరేణిపల్లి వద్ద వ్యానులో తరలిపోతున్న మరో 11 దుంగలను పట్టుకున్నారు.
- డక్కిలి చుట్టూ పక్కల ప్రాంతంలో ఎర్రచందనం లోడుతో పట్టుబడిన సందర్భంలో అటవీ అధికారిపై స్మగ్లర్లు కాల్పులు జరిపారు. వారిపై దాడులు చేసి పరారయ్యారు.
- చైనా, నేపాల్, టిబెట్ దేశాలకు చెందిన అంతర్జాతీయ స్మగ్లర్లను జిల్లాలో పట్టుకున్నారు. ఎర్రచందనాన్ని దేశ సరిహద్దులు దాటిస్తున్న వీరిని పోలీసులు అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు.
- తాజాగా రూ.కోటి విలువైన ఎర్రచందన దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రెండు నాటు తుపాకులు, 11 వాహనాలు, 21 మందిని అరెస్టు చేశారు.
- జులై 13న జిల్లా ఎస్పీ నియమించిన అక్రమ రవాణా నిరోధక బృందం (టాస్క్‌ఫోర్సు) ఇప్పటికీ 17 కేసులు నమోదు చేసింది. 84 మంది అరెస్టు అయ్యారు.

మాయమవుతున్న ఎర్ర బంగారం..!


పట్టుబడిన ఎర్రచందనం దుంగలు

- సరిహద్దులు దాటుతూ పట్టుబడుతున్న వైనం
- క్షేత్రస్థాయిలో మరింత పర్యవేక్షణ అవసరం
- ఫలితమిస్తున్న ఎస్పీ ప్రత్యేక టాస్క్‌ఫోర్సు..

న్యూస్‌టుడే, నెల్లూరు (వీఆర్సీ సెంటరు)

ఇవీ.. జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా ఏ స్థాయిలో ఉన్నదీ, పోలీసులు చేపడుతున్న చర్యలు. ఎర్రచందనం జిల్లా సరిహద్దుల నుంచి రాష్ట్ర, దేశ హద్దులు దాటుతోంది. విలువైన సంపద అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. అటవీ, పోలీసులు సంయుక్తంగా దీనిపై ఉక్కుపాదం మోపుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ రవాణాను అరికట్టలేకపోతున్నారు. దీనిపై ఇంకా పక్కా చర్యలు చేపడితే తప్ప రూ.కోట్ల విలువైన సంపదను కాపాడుకోలేం. గత నెలలో జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్సును నియమించారు. జిల్లాలో వెంకటగిరి, డక్కిలి, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి, సీతారా.మపురం, తదితర ప్రాంతాల్లో ఈ టాస్క్‌ఫోర్సు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా పనిచేస్తోంది.

నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు జిల్లాల పరిధిలో ఎర్రచందనం చెట్లు ఎక్కువగా ఉన్నాయి. జిల్లా సరిహద్దుల్లోని వెంకటగిరి, డక్కిలి, రాపూరు మండలాల్లోని వెలిగొండ అడవులతో పాటు ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని సీతారామపురం, ఆత్మకూరు, ఉదయగిరి మండలాల్లోనూ ఎర్రచందనం విస్తరించి ఉంది. స్మగ్లర్లు ఒక పథకం ప్రకారం వీటిని నరికించి ఇక్కడ నుంచే జిల్లా సరిహద్దులు దాటించి వివిధ రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతులు చేస్తున్నారు. విదేశాల్లో ఎర్రచందనానికి మంచి డిమాండు ఉండటంతో అక్రమార్కులకు ఇది కల్పతరువుగా మారింది. దీంతో అధిక రేట్లు ఇచ్చి మరీ కూలీలను తెప్పించుకొని ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. కొన్ని గ్రామాలైతే పూర్తిగా దీనిపైనే ఆధారపడి ఉండటం విశేషం. జిల్లాలో అటవీశాఖ, పోలీసుల సమన్వయం లేకపోవడంతో ఇదే ఆసరాగా చేసుకుని స్మగ్లర్లు తమ చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. అటవీశాఖలోని కొందరు ఇంటి దొంగల వల్ల ఎప్పటికప్పుడు సమాచారం వారికి వెళుతోంది.

ఎస్పీ ప్రత్యేక దృష్టి.. : ఏప్రిల్, మే, జూన్ నెలల్లో జిల్లా నుంచి ఎర్రచందనం అధికంగా అక్రమంగా రవాణా అయింది. జిల్లా సరిహద్దుల నుంచి ట్రాక్టర్లు, కార్లు, లారీలతో టన్నుల కొద్ది దుంగలను తీసుకెళ్లారు. అయితే జులై ఒకటో తేదీన జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఎర్రచందన రవాణాను అరికట్టేందుకు టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేశారు. సుమారు 50 మంది పోలీసులతో కూడిన ఈ బృందం కేవలం ఎర్రచందనంపైనే నిఘా ఏర్పాటు చేస్తుంది. బడా స్మగ్లర్లు, జిల్లాలో ఎర్రచందన కేసుల్లో అరెస్టయిన వారి వివరాలు, ఇతర అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని దీన్ని నియమించారు. ఈ బృందానికి ఓఎస్డీ విఠలేశ్వరరావు నేతృత్వం వహిస్తున్నారు ఇప్పటికీ ఈ టాస్క్‌ఫోర్సు 84 మంది స్మగ్లర్లను అరెస్టు చేయగా, 17 కేసులు నమోదు చేసింది. 10 టన్నుల ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

మూలా లెక్కడ..?

అటవీ శాఖ అధికారులు గతంలో రెండు, మూడు నెలకొకసారి కూంబింగ్ నిర్వహించి, ప్రధాన రహదారులపై తనిఖీలు నిర్వహించేవారు. అప్పుడు నామమాత్రపు కేసులు నమోదు చేసి ఎర్రచందన దుంగలను స్వాధీనం చేస్తూ వచ్చారు. అయితే దీని మూలాలెక్కడ అనే దానిపై పర్యవేక్షణ ఉండేది కాదు. ఎర్రచందనం అక్రమ రవాణాకు అటవీ శాఖలోనే కొందరు అధికారుల ప్రమేయం ఉందనేది బహిరంగ రహస్యం. ఏయే ప్రాంతాల్లో ఎక్కువ ఎర్రచందనం ఉందనేది వారికి వీరే సమాచారం అందిస్తారు. అక్కడ కూలీల ద్వారా చెట్లను నరికివేస్తారు. ఒక మార్గంలో లారీలతో భారీ ఎత్తున రవాణా చేస్తూ.. మరోపక్క ట్రాక్టరు లోడుపై నిఘా పెట్టి పట్టుకున్నట్లు అరెస్టులు చూపిస్తారు. ఇదీ సాధారణంగా జరిగే తంతు. టన్నుల కొద్దీ సరిహద్దులు దాటిస్తూ ఒకట్రెండు దుంగలను పట్టిస్తూ అధికారులు మన్ననలు పొందడం ఆనవాయితీగా మారింది. బడా స్మగ్లర్లపై అంతగా దృష్టి పెట్టేవారు కాదు..

హార్బర్ల ద్వారానే ఎగుమతి..

అటవీ ప్రాంతం నుంచి వాహనాల ద్వారా తరలిస్తున్న ఎర్రచందనాన్ని.. ఓడరేవుల ద్వారా కంటెనయిర్ల సాయంతో వీటిని దేశ సరిహద్దులను దాటిస్తున్నారు. నెల్లూరుకు సమీపంలో చెన్నై నౌకాశ్రయం ఉండటం వీరికి బాగా కలిసివస్తోంది. ఎక్కువగా అక్కడ నుంచే తరలిస్తున్నారు. అయితే పోలీసుల నిఘా పెరగడంతో స్మగ్లర్లు కూడా తమ పంథా మారుస్తున్నారు. తొలుత ఒక నెల చెన్నై ద్వారా ఎగుమతి చేస్తూ.. దాంతో పోలీసుల పహారా ఎక్కువైనట్లు గమనించి స్మగ్లర్లు బెంగళూరుకు రూటు మారుస్తారు. ఆ తరువాత విశాఖపట్నం నుంచి నౌకల ద్వారా అక్రమ రవాణా చేస్తారు. ఇలా పోలీసుల కళ్లుగప్పి ఒక పథకం ప్రకారం ఎర్రబంగారాన్ని మాయం చేస్తున్నారు. ఈ అక్రమ రవాణాకు అధికారులకు భారీస్థాయిలో ముడుపులు అందుతుండటంతో వారు కూడా లోపయికారిగా సాయమందిస్తుంటారన్నది బహిరంగ రహస్యం.



ఈ చిత్రాన్ని చూడండి.. ఎర్రచందనం చెట్టును మొదలు సహా నరికేశారు. భవిష్యత్తులో ఇక్కడ చెట్టు అభివృద్ధి కాదు. దీంతో ఆసియా ఖండంలోనే అరుదైనదిగా భావించే ఇక్కడి ఎర్రచందన సంపద మాయం కానుంది.

బాధ్యతలు చేపట్టిన జిల్లా అటవీశాఖాధికారి


రామ్మోహనరావు

స్టోన్‌హౌస్ పేట, న్యూస్‌టుడే: ఎర్రచందనం అక్రమరవాణాను అరికట్టేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని జిల్లా అటవీశాఖధికారి(టెరిటోరియల్) రామ్మోహనరావు తెలిపారు. జిల్లా అటవీశాఖ డీఎఫ్‌వోగా సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అటవీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎర్రచందనం స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీశాఖ ద్వారా ప్రభుత్వం చేపడుతున్న పతకాలను సక్రమంగా జరిగేలా కృషి చేస్తానన్నారు. నర్సరీలను మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమంతో పాటుగా నర్సరీలలో ప్రజలకు అందుబాటులో ఎప్పుడు మొక్కలను ఉంచుతామన్నారు. అటవీభూములు అన్యాక్రాంతంకాకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటామన్నారు.

పైసలిస్తేనే పశువైద్యం

కలిగిరి, న్యూస్‌టుడే: 'సొమ్ము తీసుకోకుండా వైద్యం చేయరు. ప్రభుత్వం సరఫరా చేసే మందులకు కూడా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ ఏడీని మేం భరించలేకపోతున్నాం' అంటూ రైతులు ఒక వైపు.. 'ఈ ఏడీతో మేమూ వేగలేకపోతున్నాం. ఇంతటి లంచగొండి ఏడీ రాష్ట్రంలో ఎక్కడా లేర'ంటూ సిబ్బంది సోమవారం కలిగిరిలో ఆందోళన చేపట్టారు. కలిగిరి ప్రాంతీయ పశు వైద్యశాల ఏడీ వెంకట్రామిరెడ్డి తీరును నిరసిస్తూ రైతులు, సిబ్బంది ఆ పశువైద్యశాల ఎదుటే ఆందోళనకు దిగారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. రైతులు తీసుకువచ్చే ఏడీ వైద్యం చేయడని, సిబ్బందిని కూడా చేయనివ్వరని, ప్రైవేటు వైద్యుల దగ్గరకు పొమ్మంటూ సిఫార్సు చేస్తున్నారని ఆరోపించారు. డీవార్మింగ్ మందులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఒక్కో గొర్రెకు రూ.100 ఇస్తేనే మందులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. పశువులకు వైద్యం చేయడానికి ఆయన గ్రామాలకు వస్తే కారు ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, మోటారు సైకిలుపై రమ్మంటే రావడం లేదని రైతులు తెలిపారు. ఆయన ఖర్చులు భరించలేక, కిందిస్థాయి సిబ్బందిని రమ్మంటే, వారిని కూడా రానీయకుండా ఆంక్షలు పెడుతున్నారన్నారు. గేదెలకు గర్భధారణ (ఎద) వ్యాక్సిన్ వేయడానికి రూ.500 ఇమ్మని డిమాండ్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పేదలకు గేదెలు, గొర్రెల కొనుగోలుకు రుణాల మంజూరుకు అవసరమైన ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి రూ.5వేలు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఆ అవినీతి అధికారిని వెంటనే మరో ప్రాంతానికి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.


అవినీతిపై ఏడీని ప్రశ్నిస్తున్న రైతులు

ఈ అవినీతి అధికారిని మేమూ భరించలేకున్నాం: సిబ్బంది నిరసన

రైతులు ఆందోళన చేస్తున్న సమయంలోనే అక్కడకు రెండు మండలాల వైద్య సిబ్బంది చేరుకున్నారు. ఏడీ తీరును నిరసిస్తూ వారు కూడా ధర్నాకు దిగారు. రెండు మండలాల్లో పనిచేస్తున్న 15 మంది సిబ్బంది ఏడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన కింద ఉద్యోగాలు చేయలేకున్నామని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే తామంతా మూకుమ్మడిగా సెలవులపై వెళ్లిపోతామని స్పష్టం చేశారు. రైతులు, సిబ్బంది ఆందోళనకు దిగడంతో ఏడీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఏఎస్సై రఘురామయ్య, సిబ్బంది అక్కడకు చేరుకుని సర్దిచెప్పడంతో రైతులు ఆందోళనలు విరమించారు. పశువైద్యశాల ఎదుట ఆందోళనల గురించి తెలుసుకున్న కలిగిరి ఎంపీపీ ఎం.వెంకటేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు అక్కడకు చేరుకున్నారు. 'రైతులు, సిబ్బంది కూడా మీరు వద్దని కోరుతున్నారు. మీ వ్యవహారశైలి సక్రమంగా లేదు. మీరు సెలవుపై వెళ్లండి. లేదా తీరు మార్చుకోండి' అని సూచించారు. కలిగిరిలో ఏడీ తీరుపై రైతులు, సిబ్బంది ఆందోళనలకు దిగిన విషయం పశుసంవర్ధక శాఖ జేడీ దృష్టికి వెళ్లింది. ఆయన ఆదేశాలతో కావలి డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు వెంటనే కలిగిరికి చేరుకున్నారు. ఆందోళనకారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఏడీ తీరుపై మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ కలిగిరిలో మందుల కొరత లేదన్నారు. ఎవరూ వైద్యానికి పైసా చెల్లించవలసిన అవసరం లేదన్నారు. పూర్తిస్థాయిలో మందులు ఉన్నాయని, ఎక్కడైనా వైద్యం, మందుల కోసం డబ్బులు అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సిబ్బంది వేతనాలు ఆపడం, వారిని ఇబ్బందులకు గురిచేయడంపై ఏడీని ఆయన మందలించారు. విధుల్లో చేరి మూడు నెలలు దాటితే తమకు ఎలాంటి సమాచారం లేకుండా కిందిస్థాయి సిబ్బందిపై ఎలా చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలపై ఏడీ వెంకట్రామిరెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తాను రైతులను సొమ్ము అడగలేదన్నారు. రెండు మండలాల్లోని పశు వైద్యశాలలను ఆకస్మిక తనిఖీలు చేస్తుండటంతో సిబ్బంది ఏకమై తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. తనను ఇక్కడినుంచి పంపించాలనే కుట్రతో ఇలా చేస్తున్నారని తెలిపారు.


ఏడీ మాకొద్దంటూ నిరసన తెలుపుతున్న రెండు మండలాల ఉద్యోగులు

కావలి

కాకమ్మ చెరువు ఆక్రమణలపై రైతుల ఫిర్యాదు

చెన్నూరు (దగదర్తి), న్యూస్‌టుడే: మండలంలోని చెన్నూరులోని కాకమ్మ చెరువును కొందరు ఆక్రమించి సాగు చేస్తున్నారని రైతులు సోమవారం తహశీల్దార్ జయప్రకాష్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నెం.235లో 66 ఎకరాల్లో చెరువు ఉంది. ఈ చెరువు ద్వారా 430 ఎకరాల ఆయకట్టు ఉందని రైతులు తెలిపారు. అయితే చెరువులో 20 ఎకరాలను కొందరు ఆక్రమించారని చెప్పారు. ఈ విషయమై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశామని వివరించారు.

కొత్తసత్రంలో ప్రబలిన జ్వరాలు

కొత్తసత్రం(కావలి గ్రామీణం):న్యూస్‌టుడే : మండలంలోని కొత్తసత్రం గ్రామంలో మూడు రోజుల నుంచి స్థానిక ప్రజలు జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వాతవరణం మార్పులతో గ్రామంలో పారిశుద్ధ్యం లోపించడంతో అక్కడ దోమలు ప్రబలి గ్రామంలో వ్యాధులు సోకాయని వాపోతున్నారు. వైద్యాధికారులు స్పందించి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

భయం గుప్పెట్లో టీచర్స్ కాలనీ

- నెలలో మూడు చోరీలకు విఫలయత్నం
- వేలిముద్రలు సేకరించని పోలీసులు

ఈ రెండు చిత్రాలు చూశారా.. ఇవీ పట్టణంలోని టీచర్స్ కాలనీలోని కిషోర్‌కుమార్ అనే న్యాయవాది నివాసంలో దొంగలు తలుపు గొళ్లెం పగులగొట్టిన వైనం. ఇందుకు ఉపయోగించిన ఇనుపరాడ్లు ఇవి. ఆదివారం రాత్రి కిషోర్‌కుమార్ ఇంటి ముందు, వెనుక తలుపులు తొలగించి ఇంట్లోకి ప్రవేశించారు. కొత్తగా నిర్మిస్తున్న నివాసం కావడంతో ఇంకా వస్తువులు అందులో ఉంచలేదు. దీంతో దొంగలు ఏమీదొరకకపోవడంతో వెనుదిరిగారు. సోమవారం మధ్యాహ్నం ఇంటికి వచ్చిన కిషోర్‌కుమార్ పరిశీలించగా ఎంతో విలువైన తలుపులు దెబ్బతిని ఉన్నాయి. గొళ్లెం వద్ద ఇనుపరాడ్లతో పగులగొట్టడాన్ని చూసి ఆందోళన చెందారు.




దొంగలు పగులగొట్టిన గొళ్లెం.. ఇంట్లో దొంగలు వదిలేసిన ఇనుప రాడ్లు



టీచర్స్‌కాలనీ

పట్టణంలో ఖరీదైన ప్రాంతం టీచర్స్ కాలనీ. వారం రోజుల క్రితం విష్ణు అనే వ్యక్తి నివాసంలో దొంగలు పడ్డారు. తలుపులు తొలగించి లోపలకు ప్రవేశించారు. ఇంట్లోని బీరువా తలుపులు తొలగించి అందులోని సామగ్రిని చోరీచేశారు. ఇక్కడా పోలీసులు కేసు నమోదుచేయలేదు కదా కనీసం తలుపు గొళ్లాలు తొలగించిన ప్రాంతంలో వేలిముద్రల సేకరణ చేయడంలేదు. ఇలా నెలరోజుల్లో మూడు నివాసాల్లో ఒకేవిధంగా తలుపుల గొళ్లాలు తొలగించి దొంగలు చోరీలు చేశారు.



చోరీకి యత్నించిన దొంగ అరచేతి ముద్రలు

ఈ చిత్రం చూడండి. దొంగకు చెందిన అరచేతి ముద్ర ఇది. 20 రోజుల క్రితం టీచర్స్ కాలనీలో వెంకన్నబాబు ఇంట్లో ఇంటి తలుపులు ఇనుప రాడ్లతో తొలగించే క్రమంలో గొడకు సపోర్టుగా చేతిని మోపడంతో ఇలా అరచేతి ముద్రపడింది. వెంకన్నబాబు నివాసం ఉంటున్న రెండో అంతస్తులో చోరీకోసం వచ్చిన ఇద్దరు దొంగలు లోపలకు ప్రవేశించారు. తలుపులు శబ్దం విన్న వెంకన్నబాబు భార్య హాల్‌లోకి వచ్చి చూడగా ఇద్దరు దొంగలు అక్కడే కనిపించారు. ఆమె కేకలు వేయగా పడకగదిలో ఉన్న వెంకన్నబాబు బయటకు వచ్చి కేకలు వేయడంతో దొంగలు పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి పరిశీలించి వెళ్లారే కానీ వేలిముద్రలు సేకరించిన పాపానపోలేదు. కేసు నమోదు కాలేదు. దొంగకు చెందిన అరచేతి ముద్ర ఇప్పటికీ ఆ ఇంట్లో దర్శనమిస్తూనే ఉంది.

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ట్రంకురోడ్డులో ముసునూరు సమీపంలో టీచర్స్ కాలనీ ఉంది. ఇక్కడ అంతా ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులు, వ్యాపారులు నివాసాలు నిర్మించుకున్నారు. తూర్పుగా జాతీయ రహదారి, పడమరగా ట్రంకురోడ్డు ఉండడంతో ఇక్కడ ఎంతో అందంగా నివాసాలు నిర్మించుకుని ఉంటున్నారు. ఇక్కడ మురుగునీటి వ్యవస్థను ప్రభుత్వంతో పనిలేకుండా విరాళాలు వేసుకుని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేసుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో నివసించే వీరికి రాత్రయితే కంటి మీద కునుకు ఉండడం లేదు. నిర్మానుష్యప్రాంతం కావడం, ఇంటింటికీ దూరం ఉండడంతో ఏ ఇంట్లో దొంగలు పడతారోనన్న భయాందోళన నెలకొంది. నెలరోజుల్లో మూడిళ్లలో దొంగలు చోరీలకు విఫలయత్నం చేశారు. ఇళ్లల్లోని పురుషులు ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా అధిక సమయం బయట ఉంటారు. నివాసాల్లో ఉండే మహిళలు జరుగుతున్న చోరీలను చూసి భయాందోళనకు గురవుతున్నారు.

విచారణ జోలికెళ్లని పోలీసులు

టీచర్స్‌కాలనీలో జరిగిన వరుస చోరీల సంఘటనలు చూస్తే అన్నీ ఒకే రీతిలో జరిగాయి. వెంకన్నబాబు, విష్ణు, తాజాగా కిషోర్‌కుమార్ నివాసాలకు ఏర్పాటుచేసిన తలుపులు, గ్రిల్స్ ఎంతో పకడ్బందీగా ఏర్పాటుచేసుకున్నారు. వీటిని సైతం చాకచక్యంగా తొలగించి నివాసాల్లోకి ప్రవేశిస్తున్నారు. ఇప్పటివరకు టీచర్స్ కాలనీలో ఐదు దొంగతనాలకు పాల్పడగా ప్రతిఇంట్లోకి ప్రవేశించిన తీరు చూస్తే ఒకే తరహాలో ఉన్నాయి. టీచర్స్ కాలనీ కావలి గ్రామీణ పోలీసుల పరిధిలోకి వస్తోంది. ఇక్కడ ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, ఐడీ పార్టీ కానిస్టేబుళ్లు లెక్కకు మించి ఉన్నారు. అయినా చోరీల తీరు, దొంగల ఆచూకీ తెలుసుకోకపోవడం, కనీసం వేలిముద్రలు కూడా సేకరించకపోవడం, చివరకు కేసు నమోదుచేసుకోకపోవడం చూస్తే పోలీసుల పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



చోరీలతో బెంబేలెత్తి చర్చించుకుంటున్న కాలనీవాసులు

మద్యం దుకాణం ఏర్పాటుతోనే చోరీలు

శ్రీనివాసులు, స్థానికుడు

టీచర్స్‌కాలనీ సమీపంలో ట్రంకు రోడ్డులోనే మద్యం దుకాణం ఏర్పాటుచేశారు. ఇక్కడ మద్యం సేవించేవారు కాలనీలోని ఖాళీ ప్లాట్లలోకి వచ్చి ఆరుబయట మద్యం సేవిస్తున్నారు. అర్ధరాత్రి వరకు వీరి ఆగడాలు జరుగుతూనే ఉన్నాయి. మద్యం దుకాణం ఏర్పాటుచేసినప్పటి నుంచే కాలనీలో మూడుసార్లు చోరీలకు యత్నించారు. పోలీసులు రాత్రిళ్లు గస్తీని పెంచాలి.

ఉద్యమాన్ని అణిచివేయడం తగదు

బోగోలు(బిట్రగుంట) , న్యూస్‌టుడే: బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలను బీసీల్లో చేర్చాలని ఉద్యమ అధినేత ముద్రగడ పద్మనాభం శాంతియుతంగా చేపట్టే కార్యక్రమాలను అడ్డుకొని అణచివేయాలని చూడడం దారుణమైన చర్య అని యువ కాపునాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మెతుకు రాజేశ్వరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో వాగ్దానం చేసి మరిచినందుకే ముద్రగడ పద్మనాభం ప్రజల్లోకి వెళుతున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తుంచుకోవాలన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి ఎన్నికల వాగ్దానంపై స్పష్టత ఇచ్చి మంచి వాతావరణం నింపాలని డిమాండ్ చేశారు.

ఆందోళనలో మనుబోలుపాడు గ్రామస్థులు

మనుబోలుపాడు(దగదర్తి),న్యూస్‌టుడే: మండలంలోని మనుబోలుపాడు గ్రామస్థులు అంతు చిక్కని వ్యాధితో అవస్థలు పడుతున్నారు. ఈ వ్యాధి సోకిన శ్రీహరి మెడపైని గడ్డకు ఆపరేషన్ చేసి తొలగించడంతో అస్వస్థతకు గురయ్యారు. ఇతన్ని చికిత్స నిమిత్తం నెల్లూరులోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. ఇతని శరీర భాగాలకు ఇన్‌ఫెక్షన్ కావడంతో బంధువులు చెన్నై తరలించారు. గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పశువైద్య సిబ్బంది సోమవారం మనుబోలుపాడులోని వ్యాధిగ్రస్థుల ఇళ్లలో ఉండే గేదెల రక్తనమూనాలు సేకరించి పరీక్ష నిమిత్తం పంపారు. వ్యాధిగ్రస్థులకు డాట్ సెంటర్ ద్వారా టి.బి. మందులు అందించారు. ల్యాబ్ రిపోర్టులు వచ్చిన తరువాత వ్యాధి నిర్ధారణ చేస్తామని వైద్యసిబ్బంది చెబుతున్నారు.



కావలి

మానస : వివిపీ-2
లత : అర్జున్‌రెడ్డి
స్రవంతి : జయ జానకి నాయక
వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి

నంద్యాల గెలుపు జగన్‌కు చెంప పెట్టు

కావలి, న్యూస్‌టుడే: నంద్యాలలో తెదేపా భారీ మెజార్టీతో విజయం వైకాపా అధినేత జగన్‌కు చెంప పెట్టులాంటిదని, 2019 సాధారణ ఎన్నికల్లో మళ్లీ తెదేపానే అధికారంలోకి వస్తుందన్న సంకేతం ఇచ్చిందని రాజదాని నిర్మాణ సలహా కమిటీ సభ్యుడు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని ట్రంకురోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం విజయోత్సవం నిర్వహించారు. బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ ఉప ఎన్నికను వైకాపా అధినేత 2019 ఎన్నికల రెఫరెండంగా ప్రకటించారని, 365 రోజులు రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. నంద్యాల ప్రజలు రౌడీరాజ్యం చెల్లదని గట్టి తీర్పును జగన్‌కు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు అమరా వేదగిరిగుప్తా, పుర అధ్యక్షురాలు అలేఖ్య, ఏఎంసీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మన్ గుత్తికొండ కిషోర్, తెదేపా పట్టణ మహిళా అధ్యక్షురాలు పులి రజని, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు శివ, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తుమ్మలపెంట(కావలి గ్రామీణం): నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి విజయం సాధించడంపై మండలంలోని తుమ్మలపెంటలో సోమవారం నుడా డైరెక్టర్ పాలడుగు రంగారావు ఆధ్వర్యంలో తెదేపా, నాయకులు కార్యకర్తలు గ్రామ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణ సంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ గెలుపు 2019 ఎన్నికలకు నిదర్శనం అవుతుందన్నారు. కార్యక్రమంలో జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, తుమ్మలపెంట, అన్నగారిపాలెం గ్రామ కమిటీల అధ్యక్షులు ఎలంగారి పార్వతయ్య, చెంచంగారి శ్రీనివాసులు, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రళయ కావేరి పుల్లయ్య పాల్గొన్నారు.



విజయసంకేతం చూపిస్తున్న బీద మస్తాన్‌రావు, తెదేపా నాయకులు

బోగోలులో..

ఎస్వీపాళెం, బోగోలు(బిట్రగుంట) : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో బోగోలులోని తెలుగు తమ్ముళ్లు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. మండల తెదేపా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, జిల్లా, మండల నేతలు అంజయ్యాయాదవ్, రఘురామయ్యానాయుడు, ఉదయ్‌కుమార్, మన్నన్ బాషా, శ్రీహర్ష, ఇజ్రాయేలు, రామకృష్ణ, భాస్కర్, తిరుపతి, పద్మలత, సమీవుల్లా, శ్రీనివాసులుయాదవ్, ఏ.సురేష్ తదితరులు బోగోలు నడిబొడ్డుకు చేరుకున్నారు. మిఠాయిలు పంచారు. బోగోలు మండలంలోని ఎసీవ్వపాళెంలో రాష్ట్ర ఎన్ఆర్ఈజీఎస్ సభ్యురాలు కట్టిపల్లి భవాని ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు.

దగదర్తి : నంద్యాలలో తెదేపా విజయం సాధించడం పట్ల దగదర్తి మండల తెదేపా నాయకులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. పెన్నార్ డెల్టా ఆయకట్టు ఉపాధ్యక్షులు సుబ్బానాయుడు ఆధ్వర్యంలో తెదేపా కార్యకర్తలు బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు గోపాల్. తేదేపా నాయకులు శీనయ్య, కొండపనాయుడు, రమేష్, పాల్గొన్నారు.

అల్లూరు : మండల తెలుగుదేశం నాయకులు అల్లూరు, అల్లూరుపేటలో బాణసంచి కాల్చారు. మండల తెలుగుదేశం కన్వీనర్ బిట్రగుంట ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు పార్టీని విజయపథంలో నడిపించాయన్నారు. అల్లూరు, అల్లూరుపేట,ఇస్కపల్లిలో నాయకులు,అభిమానులు మిఠాయిలు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షులు నీలపురెడ్డి హరీష్‌రెడ్డి, మండల ప్రాదేశిక సభ్యులు సూరిశెట్టి వెంకటసుబ్బయ్య, నీటి సంఘాల ప్రతినిధులు సామంతుల పరంధామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,టి. శ్రీనివాసులు,శ్రీనివాసులు పాల్గొన్నారు.

కావలి

అవార్డు గ్రహీతలకు సన్మానం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఆగస్టు 15న ఉత్తమ సేవా పతకాలు అందుకున్న రెడ్‌క్రాస్ బాధ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, డి.రవిప్రకాష్, సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు సురేంద్రలను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సోమవారం సన్మానించారు. వీరు సేవా కార్యక్రమాలు చేయడంలో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే అభినందించారు. దామిశెట్టి సుధీర్‌నాయుడు, సుకుమార్‌రెడ్డి, వై.కిరణ్ పాల్గొన్నారు.

దేవుడి ముందు అందరూ సమానులే : బీద

కలుగోళమ్మపేట(కావలి పట్టణం), న్యూస్‌టుడే: దేవుడి ముందు అందరూ సమానులేనని రాజధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యుడు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని కలుగోళమ్మ ఆలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం ఉత్సవాల్లో భాగంగా స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా వినాయకుడి పూజ చేస్తామన్నారు. అటువంటి వినాయకుడి ఉత్సవాలను ఆరేళ్లుగా మలిశెట్టి వెంకటేశ్వర్లు బృందం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆ వినాయకుడి ఆశీస్సులతో మలిశెట్టి వెంకటేశ్వర్లు ఈమధ్యనే ఏఎంసీ చైర్మగా ఎన్నికయ్యారన్నారు. అనంతరం హైదరాబాదు వారిచే నిర్వహించిన రేలారే రేలా కార్యక్రమంలో పాల్గొన్నారు. బీఎమ్మార్ ఛారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా రూ.20 వేల నగదును అందించారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షుడు బీద మస్తాన్‌రావు, పుర అధ్యక్షురాలు అలేఖ్య, ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, తెదేపా పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి, తెలుగు మహిళా అధ్యక్షురాలు పులి రజని, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తిరువీధి ప్రసాద్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పులి చక్రపాణి, ప్రభుత్వ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, వినాయక విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీద మస్తాన్‌రావు. పక్కన తెదేపా నాయకులు, విగ్రహ కమిటీ సభ్యులు

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తు ంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే

వాట్సప్ నెంబర్లు

బోగోలు	: 9494295858
కావలి(పురపాలకం)	: 8500756423
కావలి(గ్రామీణం)	: 8008574974
దగదర్తి	: 9866132252
అల్లూరు	: 8008051666



మురుగు కాలువలో చెత్త తొలగింపు

పట్టణంలోని మాసన థియేటర్ నుంచి వడ్డిపాలెం వెళ్లే వీధిలోని మురుగు కాలువ చెత్తా చెదారంతో నిండిపోయింది. దీంతో మురుగునీరు ముందుకెళ్లక దుర్వాసన వస్తోంది. దీనిపై ఓ పాఠకుడు పంపిన చిత్రం 'మీరూ స్పందించండి' శీర్షికన 'ఈనాడు'లో ఆగస్టు 20వ తేదీ ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పుర అధికారులు సిబ్బందితో కాలువలో చెత్త తీయించారు. దీంతో మురుగునీరు సక్రమంగా వెళుతోంది.



కాలువలో వ్యర్థాల తొలగింపు

పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్‌కు ఉత్తరంగా ఉన్న మురుగు కాలువ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. వీటిని తొలగించకపోవడంతో ఎక్కడి మురుగునీరు అక్కడే నిల్వ ఉంటుంది. దారినవెళ్లేవారు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఓ పాఠకుడు పంపిన చిత్రం 'మీరూ స్పందించండి' శీర్షికన 'ఈనాడు'లో ఆగస్టు 27న ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పుర అధికారులు, సిబ్బంది పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు.



సమస్య : కావలి పట్టణం రాజీవ్‌నగర్‌లోని చైతన్య కళాశాల వద్ద మురుగు కాలువ అధ్వానంగా మారింది. కాలం చెల్లిన కాలువ కావడంతో పూర్తిగా ధ్వంసమైంది. దీంతో మురుగు నీరు ముందుకెళ్లక ఎక్కడి మురుగునీరు అక్కడే నిల్వ ఉంటుంది. నూతన కాలువ నిర్మాణం చేపట్టి మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చూడాలి. **- మనోహర్, స్థానికుడు**

సమాధానం: సమస్యను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చూస్తాం. - ఎ.వెంకటేశ్వర్లు, పుర కమిషనర్

సమస్య: పట్టణంలోని కచ్చేరిమిట్ట రోడ్డు నుంచి మసీదుకు వెళ్లే వీధిలోని మలుపు వద్ద మురుగు కాలువ ధ్వంసమైంది. దీంతో గుంతలుపడి ప్రమాదకరంగా మారింది. రాత్రిళ్లు గుంతలో పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వెంటనే గుంతను పూడ్చి కాలువను నిర్మించాలి. **- రఫీ, స్థానికుడు**

సమాధానం : కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా విధంగా చర్యలు తీసుకుంటాం. **- ఎ.వెంకటేశ్వర్లు, పుర కమిషనర్**

-వడ్డిపాలెం రోడ్డు, రాజీవ్‌నగర్, కచ్చేరిమిట్ట, న్యూస్‌టుడే: కావలి పట్టణం

ఘనంగా గణనాథుడికి ఉత్సవాలు

అల్లూరు, న్యూస్‌టుడే: మండలంలో గణనాథుడి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అల్లూరు, నార్తు మోపూరు, ఇస్కపల్లి తదితర ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి నిమజ్జన కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. అల్లూరు ప్రాంతంలోని విగ్రహాలను గోగులపల్లి సమీపంలో పైడేరు వాగులో నిమజ్జనం చేస్తున్నారు. తీర ప్రాంతం సమీపంలో ఉన్నవారు సముద్రంలో నిమజ్జనం చేస్తున్నారు. ఈ ఏడాది అల్లూరు చెరువులో నీరు లేకపోవడంతో ఇతర ప్రాంతాల్లో నిమజ్జనం చేస్తున్నారు. అల్లూరు, సింగపేట తదితర ప్రాంతాల్లో నిమజ్జనాలు ముమ్మరంగా సాగుతున్నాయి. భక్తులను అలరించేందుకు పాట కచ్చేరి తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



వినాయకుడి అలయంలో ఏర్పాటుచేసిన ప్రతిమ



పనులు ప్రారంభిస్తున్న దేవరాల సుబ్రమణ్యం

కడనూతల చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం

కడనూతల(బిట్రగుంట), న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని కడనూతల చెరువు అభివృద్ధి పనులను సోమవారం కావలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రమణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుస్థితిలో ఉన్న చెరువు కట్ట అభివృద్ధి, అలుగు రక్షణ గోడ నిర్మాణానికి రూ. 9.70లక్షలు నిధులు రాష్ట్ర రాజధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు మంజూరు చేయించారన్నారు. సకాలంలో పనులు పూర్తిచేసి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని గుత్తేదారుకు, సంబంధిత ఇంజినీర్ హరికృష్ణకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల, కడనూతల తెదేపా నేతలు శ్రీహర్ష, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఇంజినీరింగ్ అధికారుల పరిశీలన

తుమ్మలపెంట(కావలి), న్యూస్‌టుడే: మండలంలోని తుమ్మలపెంట బాలికల గురుకుల పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సోమవారం రాజీవ్ విద్యామిషన్ ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించారు. పాఠశాలలో ఆవరణ చదునుచేయడం, ఆర్వో ప్లాంటు ఏర్పాటు, స్నానాల గదులు, బోరు ఏర్పాటు, నీటి తొట్టెల నిర్మాణం వంటివి చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు చేపట్టేందుకు గుత్తేదారునికి సాంకేతిక అనుమతులు మంజూరైనా పనులు చేపట్టేందుకు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అభ్యంతరం చెబుతున్నారు. మరుగుదొడ్ల మరమ్మతులు అవసరం లేదని విద్యుత్తు వైరింగ్ పూర్తిగా మార్చాలని చెబుతున్నారు. దీంతో ఇంజినీరింగ్ అధికారులు డీఈ సతీష్‌బాబు, ఏఈ రాఘవరావు పరిశీలించారు. మరుగుదొడ్లు, స్నానాల గదులు తలుపులు ఊడిపోయి ఉండడం కింద గచ్చు అంతా దెబ్బతినడంతో ఈ పనులు చేయవద్దని ఎలా చెబుతారని ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు. ఆవరణ చదును చేయడం, ఆర్వో ప్లాంటు, మరుగుదొడ్లు , స్నానాల గదులు, నీటితొట్టెలు నిర్మించే ప్రాంతాలను గుర్తించారు. విద్యుత్తు వైరింగ్ మార్పు చేయాలంటే తమకు వచ్చిన అనుమతుల్లో లేదని, రాతపూర్వకంగా లేఖ రాసిస్తే గ్రీవెన్స్‌లో పెట్టి అనుమతులు తీసుకుంటామని ప్రిన్సిపల్‌కు డీఈ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం లోపు ఏ విషయం చెప్పాలని వారికి సూచించారు.



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న రాజీవ్ విద్యామిషన్ ఇంజినీరింగ్ అధికారులు

అల్లుడిపై మామ దాడి

చెర్లోవంగల్లు(సంగం), న్యూస్‌టుడే : *సంగం మండలం చెర్లోవంగల్లు గ్రామంలో సోమవారం అల్లుడిపై మామ దాడి చేయడంతో అల్లుడి తలపై గాయం అయ్యింది. ఈ గ్రామానికి చెందిన టి.సురేష్ ద్విచక్రవాహనాన్ని సక్రమంగా నడపనందున వాహనం బోల్తాపడింది. దీంతో దానిపై ఉన్న సురేష్ కుమారుడు కింద పడ్డాడు. ఇందుకు ఆగ్రహించిన సురేష్ మామ వెంకటేశ్వర్లు సురేష్‌పై దాడి చేయడంతో తలపై గాయం తగిలింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.*

తురిమెర్ల రహదారికి మరమ్మతులు

తురిమెర్ల (దగదర్తి), న్యూస్‌టుడే: మండలంలోని తురిమెర్లలో బురదమయంగా మారి అంచులు కోసుకుని పోయిన రహదారికి సర్పంచి వెంకమ్మ ఆధ్వర్యంలో యువకులు సోమవారం మరమ్మతులు చేశారు. ఈ రహదారి దెబ్బతినడంతో వాహనచోదకులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. గ్రామస్థుల అవస్థలను గుర్తించిన సర్పంచి వెంకమ్మ రహదారికి మరమ్మతులు చేయించారు. దీంతో వాహనచోదకుల ఇబ్బందులు తీరాయి. వర్షానికి ఈ రహదారి బరదమయంగా మారడంతో దీనిపై ప్రయాణించేందుకు నానా యాతనలు పడ్డారు.



మరమ్మతులు చేసిన రహదారి

రాపూరు గ్రామ పంచాయతీలో 17.12 కిలోమీటర్ల పరిధిలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు రూ.4.28 కోట్ల అంచనాలు సిద్ధం చేయగా ప్రభుత్వం మంజూరు చేసింది. ఇలా గ్రామం మొత్తంలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు.

తడ మండలం తడకండ్రిగ పంచాయతీలో 11.16 కిలోమీటర్లు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు కానుంది. దీని కోసం ప్రభుత్వం రూ.2.79 కోట్లు విడుదల చేసింది. పంచాయతీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చనున్నారు. గ్రామాలకు పట్టణ శోభ తీసుకురావడానికి శ్రీకారం చుట్టారు.

గూడూరు గ్రామీణ మండలం చెన్నూరులో 22 కిలోమీటర్ల మేర అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు రూ.5.50 కోట్లు విడుదల చేయగా అధికారులు టెండర్లకు సిద్ధమవుతున్నారు. గ్రామంలో మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా వ్యాధుల ముప్పును తగ్గించవచ్చు.

పల్లె మురుగుకు చరమగీతం

- ✤ 9 నియోజకవర్గాల్లోని 9 గ్రామాల్లో భూగర్భ మురుగునీటి వ్యవస్థ
- ✤ తొలివిడత 148.11 కిలోమీటర్లు
- ✤ అంచనా రూ. 37.96 కోట్లు

న్యూస్‌టుడే, పెళ్లకూరు

పట్టణ రూపు కలిగిన గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పల్లెల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గానికో గ్రామాన్ని ఎంపిక చేశారు. ఆ గ్రామంలో కొత్త వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా అక్కడ మురుగునీటి అవస్థలు తీరనున్నాయి. దోమల ఉద్ధృతి తగ్గే అవకాశం ఏర్పడనుంది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో భూగర్భ మురుగునీటి కాల్వలు ఏర్పాటు చేయాలని శ్రీకారం చుట్టారు. జిల్లాలో 934 గ్రామ పంచాయతీలున్నాయి. ఇప్పటికే ఆయా పంచాయతీల్లోని అంతర్గత రహదారుల్లో సీసీ రహదారులను ఏర్పాటు చేశారు. పట్టణ ముఖచిత్రం కలిగిన పంచాయతీల్లో భూగర్భ మురుగునీటి వ్యవస్థ (యూజీడీ) నిర్మించనున్నారు. ఇందుకు గ్రామీణాభివృద్ధి శాఖ పరిపాలన అనుమతి ఇవ్వగా, ఇందుకు అవసరమైన నిధులు 70 శాతం జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి తీసుకోనున్నారు. అదేవిధంగా 20 శాతం నిధులు ఆర్థిక సంఘం నుంచి, మరో 10 శాతం పంచాయతీలు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఇలా గ్రామాల్లోని మురుగునీటి వ్యవస్థను గాడిన పెట్టడం ద్వారా దోమల ఆవాసాలను తగ్గించే అవకాశముందని ప్రభుత్వ యోచన. గ్రామీణ ప్రాంత నియోజవర్గాలో ఓ గ్రామాన్ని ఎంపిక చేసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇలా తొమ్మిది నియోజకవర్గాల్లో 148.11 కిలోమీటర్ల మేర మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం ఈ ఏడాదికి రూ. 37.96 కోట్లు వెచ్చించనున్నారు. ఇలా ఈ ఏడాది ఉపాధి నిధులు వ్యయం చేయడానికి అవకాశముంది. తొలి విడతగా ఒక్కో నియోజకవర్గానికి ఒక గ్రామానికి యూనిట్‌గా తీసుకోనున్నారు. నియోజకవర్గంలో పట్టణ రూపం ఉన్న గ్రామాలను ఎంపిక చేసుకున్నారు. ఇందులో సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి తడకండ్రిగ పంచాయతీని ఎంపిక చేశారు. ప్రతి నియోజవర్గంలో 10 నుంచి 20 కిలోమీటర్లు దీన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ ఏడాది చివరకు దీన్ని ఖర్చు చేయాల్సి ఉంటుంది.

నిర్వహణ సులభం

భూగర్భ మురుగునీటి వ్యవస్థ వల్ల నిర్వహణ చాలా వరకు తగ్గుతుంది. వాస్తవంగా పెద్ద పంచాయతీల్లో సరిపడినంత సాధారణ నిధులు వసూలు కావడంలేదు. ఇక్కడ పారిశుద్ధ్య కార్మికులు పెద్దగా ఉండరు. సాధారణ పద్ధతిలో కాలువలు నిర్మించినా చాలా చోట్ల నిరుపయోగంగా ఉన్నాయి. వాటి నిర్వహణ లేకపోవడంతో రూ.కోట్ల నిధులు బూడిదలో పోసిన పన్నీరుగా తయారైంది. ఇక ఇలాంటి వాటికి విరుగుడు పడనుంది.



మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు

ఈ ఏడాదికి పనులు పూర్తి చేయాల్సి ఉంది

– బందిల రమణయ్య, కార్యనిర్వాహక ఇంజినీర్, గూడూరు డివిజన్ పంచాయతీరాజ్ శాఖ



గర్భ మురుగునీటి వ్యవస్థను పట్టణరూపం కలిగిన పంచాయతీల్లో నిర్మించనున్నారు. దీనికోసం పంచాయతీరాజ్ శాఖ చొరవ తీసుకుని నిధులు విడుదల చేసింది. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో సీసీ రహదారులు ఏర్పాటు చేయడం ద్వారా బురద రహదారుల నుంచి విముక్తి కలిగింది.

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి ముఖ్యం : ఏజేసీ

కృష్ణాపురం(మర్రిపాడు), న్యూస్‌టుడే : విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి ముఖ్యమని అదనపు జాయింట్ కలెక్టర్ వి. వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో మూడురోజుల నుంచి అథ్లెటిక్ పోటీలు జరుగుతున్నాయి. ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గెలుపోటములకన్నా క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొనడమే ముఖ్యమన్నారు. ఈ పోటీలలో హైదరాబాద్ రీజియన్ స్థాయిలో 8 క్లస్టర్లలో గెలుపొందిన నవోదయ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోని రాణించాలని ఆకాంక్షించారు. సునీల్ గవాస్కర్‌లా దేశానికి ఖ్యాతి తీసుకురావాలని కోరారు. విద్యాలయం ప్రధానాచార్యులు ఎస్.పి రాజన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. కడప నవోదయ విద్యాలయం ప్రధానాచార్యులు కె. సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏజేసీ వెంకటసుబ్బారెడ్డి



ఓవరాల్ ఛాంపియన్ షిప్‌తో విద్యార్థులు

క్లస్టర్	పాయింట్లు	స్థానం
కాసరగోడ్	184	ప్రథమ
కొట్టాయం	167	ద్వితీయ
బళ్లారి	157	తృతీయ
ఆదిలాబాద్	150	నాల్గవ
పుదుచ్చేరి	130	ఐదవ
పిమోగా	125	ఆరవ
పశ్చిమగోదావరి	42	ఏడవ
మైసూరు	34	ఎనిమిదవ

ఆదివారం వరకు ప్రథమ స్థానంలో ఉన్న బళ్లారి మూడవ స్థానానికి పడిపోయింది. పోటీలు అట్టహాసంగా ముగిశాయి.

ఓవరాల్ ఛాంపియన్ కాసర్‌గోడ్

పరుగుపందెం, హైజంప్, లాంగ్‌జంప్, ట్రిపుల్‌జంప్, జావలిన్‌త్రో, షాట్‌పుట్, హామర్‌త్రో, నడక, క్రాస్‌కంట్రీ, హర్డిల్స్, పోల్‌వాల్ట్ ఇలా మొత్తం 93 ఈవెంట్లలో పోటీలు జరిగాయి. వాటిలో అత్యధిక పాయింట్లు సాధించి కాసర్‌గోడ్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది.

నాణ్యత నవ్వుతోంది!

- చిట్టమూరు మండలం మెట్టు ఎస్టీ కాలనీలో ఏపీఐపీ కింద రూ.6.5 లక్షలతో అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మించారు. తలుపులు, కిటికీలకు టేకు కలప వినియోగించాల్సి ఉండగా సాధారణ రకం ఉపయోగించి భవనం పూర్తయ్యిందనిపించారు.
- నాయుడుపేట మండలం కాపులూరు ఎస్టీ కాలనీలో ఐసీడీఏస్, జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.7లక్షలతో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనాన్ని శ్లాబ్ వరకు నిర్మించి వదిలేశారు. నిర్మాణంలో పిల్లర్లకు స్టీల్, కంకర నాణ్యత లేనిది వినియోగించారు. శ్లాబ్ నిర్మాణానికి వినియోగించిన స్టీల్ కూడా రెండో రకానికి చెందినది కావడంతో అధ్వానంగా మారింది.
- కలువాయి మండలం కలువాయి ఎస్సీ కాలనీ, రాజుపాళెం, తోపుగుంట ఎస్టీ కాలనీ, అగ్రహారపేట ప్రాంతాల్లో శ్లాబ్ దశవరకు భవనాలు నిర్మించి నిలిపివేశారు. ఇందుకు సంబంధించిన శ్లాబ్, పిల్లర్లు, కాంక్రీట్ పనులన్నీ ఎక్కడికక్కడ నాణ్యత లేకుండా నిర్మించడంతో ఎక్కువ కాలం మన్నికగా ఉండే పరిస్థితి కనిపించడం లేదు.
- రాపూరు మల్లమ్మగుంట ప్రాంతంలో శ్లాబ్‌వరకు అంగన్‌వాడీ భవనం నిర్మిచారు. మిగతా పనులు చేయాల్సి ఉండగా రెండో దశ బిల్లురాలేదని గుత్తేదారు పనులు నిలిపేశారు. ఫ్లోరింగ్‌కి కాంక్రీట్, క్యూరింగ్ సరిగా చేయనందున భవనం మన్నిక భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారింది.



తుమ్మూరులో అసంపూర్తిగా ఉన్న భవనం

(మొదటిపేజీ తరువాయి) ఏఈలు దగ్గరుండి అంచనాలకు అనుగుణంగా పునాదుల నుంచి శ్లాబ్ వరకు సిమెంటు, ఇటుకలు, ఇసుక నాణ్యతను పరిశీలించాల్సి ఉంటుంది. పిల్లర్లు శ్లాబ్ సమయంలో కాంక్రీట్ , ఇసుక, సిమెంటు సమపాళ్లలో ఉండేటట్లుగా పర్యవేక్షించాలి. ఎక్కడికక్కడ నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మించడం వలన భవనాలు భవిష్యత్తులో పగుళ్లివ్వకుండా పటిష్టంగా ఉండే అవకాశం ఉంటుంది. జిల్లాలో ఇప్పటి వరకు అంగన్‌వాడీ భననాల పనులన్నీ ఇందుకు భిన్నంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం అంచనాల మేరకు కేటాయించిన నిధులు ఒకే సారి పూర్తిస్థాయిలో కేటాయించకుండా సగం మాత్రమే ఇవ్వడం, ఈ నిధులతో చాలా చోట్ల గుత్తేదారులు పునాదులు తీసి శ్లాబ్‌వరకు పనులు చేసి వదిలేశారు.

నాసిరకం కలప వినియోగం

చేసిన కొద్ది పాటి పనులు కూడా గుత్తేదారులు తమ లాభాలు బేరీజు వేసుకొని పునాదులు, బేస్‌మట్టాలు నిబంధనలకు విరుద్ధంగా నాణ్యత లేకుండా నిర్మించారు. పునాదుల దశలో కాంక్రీట్ మూడు అడుగుల వరకు వేయాల్సి ఉండగా అడుగు మేరకే వేసి మిగతాది గోడలు నిర్మించారు. శ్లాబ్‌లకు వినియోగించిన స్టీల్ కూడా ఎక్కువ భాగం హెవీ రకం కాకుండా స్థానిక(లోకల్) రకం వినియోగిస్తున్నారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన భవనాల తలుపులు, కిటికీలకు టేకుకు బదులు తుమ్మ, వేప వినియోగించారు. ఇంజినీరింగ్ అధికారులు ఎవరికి వాళ్లు పర్సంటేజీలు తీసుకోవడంతో పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయి. జిల్లాలో 452 భవనాలకుగాను 170 మాత్రమే ఇప్పటి వరకు పూర్తి కాగా మిగిలినవన్నీ అసంపూర్తిగా ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో అసంపూర్తిగా ఉన్న వాటికి ఫ్లోరింగ్ , తలుపులు వంటి పనులు చేపట్టాల్సి ఉంది.

వెంటనే భవనాలు పూర్తి చేస్తాం

రమణయ్య, పీఆర్ ఈఈ

నిధుల కొరత వలన అంగన్ భవనాలు సకాలంలో పూర్తి చేయడానికి అవకాశం లేకుండా పోయింది. ఇటీవల కలెక్టరు నిధులు విడుదల చేయడం జరిగింది. పీర్ (పంచాయతీ రాజ్) ఆధ్వర్యంలో నాయుడుపేట, గూడూరు డివిజన్లలో జరిగే పనులన్నీ త్వరగా పూర్తి చేస్తాం. పనులన్నీ ఇంజినీరింగ్ శాఖ పర్యవేక్షణతో జరుగుతున్నాయి. కొందరు పనిచేసే మేస్త్రీలు సరిగాలేని చోట నాణ్యతలో తేడాలు ఉండవచ్చు. మిగతా చోట్ల సక్రమంగా జరుగుతున్నాయి.

వృద్ధురాలిపై అత్యాచారం

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: సభ్య సమాజం తలదించుకునేలా అనారోగ్యంతో ఉన్న వృద్ధురాలి(98)పై యువకుడు అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. నగరంలోని పొర్లుకట్టలో నివాసముంటున్న పెద్ద కుమార్తె వద్ద వృద్ధురాలు ఉంటోంది. ఆరోగ్యం బాగాలేక గత కొంతకాలం నుంచి కుమార్తెతోనే సపర్యలు చేయించుకుంటోంది. అదే ప్రాంతానికి చెందిన వేలూరు గుణా (22) స్థానికంగా టపాసులు తయారు చేస్తుంటాడు. ఆదివారం రాత్రి స్నేహితులతో కలిసి పూటుగా మద్యం తాగి మంచంపై నిద్రిస్తున్న వృద్ధురాలిపై అత్యాచారం చేశాడు. ఈ విషయం బయటకు చెబితే పెన్నానదిలో పడేస్తానని బెదిరించాడు. దీంతో భయభ్రాంతులైన ఆమె కుమార్తెకు జరిగిన విషయం తెలిపింది. చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మూడో నగర ఎస్సై వెంకటేశ్వర రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దస్త్రాలు పోయాయి.. ఏం చేస్తాం!

(మొదటిపేజీ తరువాయి) తహశీల్దార్లుగా పనిచేసిన సులోచన, కృష్ణారావును విధులనుంచి తప్పించారు. తెరవెనుక మాత్రం భారీ వ్యవహారమే నడిచింది.

● రెవెన్యూ కార్యాలయంలో ఎకరా ప్రభుత్వ భూమిని వేరే వారికి ఇవ్వాలంటే కచ్చితంగా జిల్లా కార్యాలయం నుంచి దస్త్రం ఉండాలి. మర్రిపాడు కార్యాలయంలో భూముల కేటాయింపునకు సంబంధించి ఒక్క కాగితం కూడా లేకుండా చేశారు. దీని వెనుక ఉద్దేశ్యపూర్వకంగా చేసినట్లే కనిపిస్తోంది. భూములకు సంబంధించి కొన్నేళ్లుగా జరిగిన మార్పులు కచ్చితంగా దస్త్రం ఉంటుంది. ఇక్కడ మాయం చేశారా? అసలు దస్త్రం లేకుండా పనులు చేశారా? ఇది అంతుపట్టని విధంగా మారింది. ● ఒక్కొక్కరి పేరిట 30-40 ఎకరాల ప్రభుత్వ భూమిని రికార్డుల్లో మార్పులు చేసుకుని అందులో తోటలను కూడా పెంచుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అయిదు ఎకరాలకు మించి ఒక వ్యక్తికి ఇవ్వటానికి అవకాశం లేదు. మర్రిపాడులో మాత్రం రెవెన్యూ రికార్డులను అడ్డగోలుగా మార్పులు చేసి అక్రమాలకు పాల్పడ్డారు.

మొత్తం వ్యవహారంపై నిఘా

రెవెన్యూ అక్రమాలకు సంబంధించి నిఘా విభాగం దృష్టి సారించింది. భారీగా భూముల కుంభకోణం జరగటం, ఇద్దరు తహశీల్దార్లను విధుల నుంచి తప్పించటంతో తెరవెనుక ఏం జరిగిందనే దానిపై నిఘా విభాగం సమాచారాన్ని సేకరిస్తోంది. మర్రిపాడు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి రికార్డులను పరిశీలించాలని ప్రయత్నిస్తే.. అక్కడి సిబ్బంది నుంచి దస్త్రాలు లేవనే సమాధానమే ఎదురైంది. రెండుమూడేళ్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని కోరినా అందుబాటులో లేవని సిబ్బంది సమాధానం చెప్పటం గమనార్హం. ● భూముల వివరాలను మార్పులు చేయాలంటే కచ్చితంగా తహశీల్దారు లాగిన్ నుంచి మార్చాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ప్రకారం డిజిటల్ తాళంచెవి(కీ) వినియోగించాల్సి ఉంది. దీనికి రహస్య కోడ్ కచ్చితంగా ఏర్పాటు చేసుకుంటారు. దీన్నిబట్టి తహశీల్దారు ప్రమేయం లేకుండా వందల ఎకరాలు ఇతరుల పేరిట రికార్డుల్లో మార్పులు చేయటం సాధ్యం కాదు.● గ్రామాలకు సంబంధించిన భూముల వివరాలు గ్రామ కార్యదర్శుల దగ్గర కచ్చితంగా ఉండాలి. రెండు గ్రామాల్లో మాత్రం అసలు సమాచారమే లేదన్నట్లు రెవెన్యూ సిబ్బంది చెప్పారు. దీంతో దస్త్రాలను మాయం చేసి మరీ భూ కుంభకోణానికి పాల్పడినట్లు తేలింది. దీనిపై నిఘా విభాగం నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిసింది.

చెరగని ఘనత కవులదే

న్యూస్‌టుడే, సాంస్కృతికం



తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పిన తెలుగు కవుల ఘనతను చాటుతూ ప్రముఖ సినీ కవి చంద్రబోస్ ఈటీవీ స్వరాభిషేకంలో ఆలపించిన కవిత

భాషంటే మన గతపు గుండె ఘోష
భాష మన వర్తమాన శ్వాస
భాషంటే మన భవితపైన ఆశ
ఆదికవి నన్నయ్య అక్షరాక్షర తెలుగు
తిక్కన్న చక్కంగా చెక్కింది మన తెలుగు
అన్నమయ్య పున్నమై వెలిగింది తెలుగు
త్యాగయ్య తీగలై సాగింది తెలుగు
పోతన.. పెద్దన.. యర్రన.. కేతన..
వికటాట్టహాస్యాల శ్రీరామకృష్ణన్న
విశ్వనాథుడు నిలిచే తెలుగు శిఖరాగ్రాన
విశ్వసత్యాలెన్నో వివరించే వేమన్న
అవనిపై అభిమానమతని అడుగుల జాడ
నడిచాడు.. అందరిని నడిపాడు గురజాడ
అంగనల స్వేచ్ఛకై అంచంచలం..
అంగలేసిన కలం పేరు చలం
కవితయను కన్యకి పోరాట పురుషునికి
పెళ్లి చేసిన పురోహితుడు మన శ్రీశ్రీ
పంట చేలల్లో పదసంచారి నండూరి
సుజ్ఞాన పీలికలు సినారె, రావూరి
భావకవితల మేస్త్రీ మన కృష్ణశాస్త్రి
జాన తెలుగుల భోది మల్లాది
తల్లిభాషకు అడుగు ముళ్లపూడి గొడుగు
గ్రామీణ యాసకు గొడుపట్టిన గిడుగు
అంత్యప్రాసల ముద్రకు ఆది ఆరుద్ర
తెలుగు తలపై క్రౌను ఫిలిప్ బ్రౌన్
కాలమును కడుపులో కాలితే కాళోజీ
గాయాల గుండెపై చద్దరే గద్దరు
పింగళి, జాషువా, మధురాంతకం,
ఆత్రేయ, వేటూరి, సిరివెన్నెల
అభివందనం కవులకు అభివందనం..
వారి అభ్యుదయ భావాలకు అభివందనం



మరుపూరు కోదండరామిరెడ్డి పురస్కారాన్ని సినీ గాయని జానకి చేతులమీదుగా అందుకుంటున్న వెన్నెలకంటి

తేట తెలుగు పాట.. వెన్నెల మాట


అనువాదంలో తెలుగు మాధుర్యాన్ని గుబాళింపజేసిన వెన్నెలకంటి

న్యూస్‌టుడే, సాంస్కృతికం


తెలుగు పాట మాధుర్యాన్ని పంచుతూ మనసులను స్పందింపజేసే పూలదండలుగా గీతాలను కూర్చి తెలుగు వారి అభిమానపాత్రుడయ్యారు. తెలుగు చలనచిత్రాల పాటల ప్రపంచంలో ప్రత్యేకమైన సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న ఘనత ఆయనది. మూడు దశాబ్దాల తెలుగు సినీ ప్రస్థానంలో మూడు వేల పాటలు, 300 అనువాద చిత్రాలకు రచన చేసి అద్భుతాన్ని ఆవిష్కరించారు. అనువాద రచయితగా సైతం తెలుగుదనపు కమ్మదాన్ని గుబాళింపచేసిన ప్రతిభాశాలిగా ప్రశంసలు అందుకుంటున్నారు. తెలుగు వారి హృదయాల్లో సమ్మోహన గీత రచయితగా చెరగని ముద్రను వేసిన నెల్లూరుకు చెందిన ప్రముఖ సినీ గేయ రచయిత వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్. వెన్నెలకంటిగా చిరపరిచితులైన ఆయన మూడు దశాబ్దాల ప్రస్థానంలో ఎన్నో గీతాల్లో తెలుగు భాష మాధుర్యాన్ని పంచుతున్నారు. సాహిత్యంలో పద్యం, గేయం, వచన కవిత్వం, అభ్యుదయ కవిత్వం, పాట, నాటకం వంటి అన్ని ప్రక్రియల్లో రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తున్నారు. ప్రముఖ నటుడు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి 1986లో సత్యం సంగీత దర్శకత్వంలో 'శ్రీరామచంద్రుడు' సినిమాలో 'చిన్ని చిన్ని కన్నయ్యకు వెన్నెల జోల' అనే లాలి పాట రచించి సినీ రచయితగా ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తదుపరి వెన్నెలకంటి మిత్రుడు వై.కామేశ్వరరావు ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యానికి పరిచయం చేశారు. బాలుతో ఏర్పడిన పరిచయం వెన్నెలకంటిలో ప్రతిభను సినీ రంగానికి మరింత చేరువచేసింది. అలా ప్రారంభమైన ప్రస్థానాన్ని మూడు దశాబ్దాలుగా సాగుతోంది.

రచనలు, సాహిత్య సేవల్లో అగ్రగామి : సినీ గీతాలతో పాటు వచన కవిత్వం, కవిత సంపుటాలు, పద్యాలు, అనువాద రచనలు విరివిగా చేశారు. నాటక రచయితగా 'ఆత్మవత్ సర్వభూతాని', 'యత్ర నార్యేస్తు పూజ్యతే నాటికలను రాష్ట్రంలోని వివిధ పరిషత్తులు పలు పోటీల్లో ప్రదర్శించి పురస్కారాలను గెలుపొందాయి. సాహిత్య సేవలో భాగంగా మదనమోహన్ మాళవ్య సాహిత్య మండలి, చేతన్ సంస్థలకు వ్యవస్థాపకులుగా వ్యవహరిస్తున్నారు. విజేత ఆర్ట్సు, వై.కామేశ్వరరావు నాటక కళాపరిషత్, నాగభైరవ అవార్డు కమిటీ అధ్యక్షుడిగా, చలనచిత్ర రచయితల సంఘం కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ రచయిత నాగభైరవ కోటేశ్వరరావు శిష్యుడిగా ఆయన పేరుతో పురస్కారాలను అందిస్తూ సాహిత్య సేవలో మిత్రులను భాగస్వాములను చేస్తున్నారు. మిత్రులతో కలిసి స్నేహితుడు వై.కామేశ్వరరావు మరణానంతరం ఆయనకు ఉన్న నాటక రంగంపై ఆసక్తిని స్మరించుకుంటూ విజేత ఆర్ట్సు ఆధ్వర్యంలో వై.కామేశ్వరరావు స్మారక రాష్ట్రస్థాయి నాటక పోటీలను 12 ఏళ్ల పాటు నిర్వహించారు. నెల్లూరులో జరిగే సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముందుంటారు.

వరించిన పురస్కారాలు : నంది అవార్డు, మహాకవి శ్రీశ్రీ, వేటూరి, ఆచార్య ఆత్రేయ పురస్కారాలను సొంతం చేసుకున్నారు. మహా కామేశ్వర పీఠ సంస్థాన్ ద్వారా ప్రతిభ పురస్కారాన్ని, రాగ రాగిణి పురస్కారాన్ని, హెచ్ఎంటీవీ ద్వారా పింగళి నాగేంద్ర పురస్కారాన్ని అందుకున్నారు. వాకాటి పెంచలరెడ్డి, తుంగా రాజగోపాలరెడ్డి సాహితీ అవార్డులు, నెరసం ఉగాది పురస్కారం, మరుపూరు కోదండరామిరెడ్డి స్మారక పురస్కారం వంటి ఎన్నో పురస్కారాలతో పాటు ఈ ఏడాది బెజవాడ గోపాలరెడ్డి పురస్కారాన్ని అందుకున్నారు.



వెన్నెలకంటి



తెలుగు భాషపై మాట్లాడుతున్న విద్యార్థిని



గిడుగు రామ్మూర్తి



కళాశాలలో తెలుగు పదాలు రాయడం, చదవడం చేస్తున్న విద్యార్థులు

అమ్మ మాట తెలుగు బాట

నేడు తెలుగు భాషా దినోత్సవం

తెలుగు మాట తియ్యదనం
తెలుగు పదం కమ్మదనం
అమ్మ, నాన్న మాటల్లో మాధుర్యం
తెలుగు జాతి గొప్పదనం

ఇలా ఎంతోమంది మహానుభావులు తెనెలూరు తెలుగు భాష గొప్పదనాన్ని చక్కగా వర్ణించారు. ఈ భాషకు ఆధునికత, వ్యావహారికతను గిడుగు రామ్మూర్తి పంతులు తెచ్చారు. ఆయనకంటె పూర్వం మరెంతోమంది తెలుగు భాష ఔన్నత్యాన్ని గుర్తించారు. ఆనాటి రాయలు నుంచి ఆంగ్లేయుడైన సీపీ బ్రౌన్ వరకు తెలుగు గొప్ప దనాన్ని గుర్తించారు. రచనలు చేసి వ్యాప్తికి కృషి చేశారు. ప్రపంచంలో 7.9 కోట్ల మంది తెలుగు భాష మాట్లాడుతున్నారు. 2400 సంవత్సరాల చరిత్ర ఉన్న మాతృ భాషకు నేడు గడ్డు రోజులు వచ్చాయి. పర భాష మోజులో పడి అమ్మ భాషను మర్చిపోతున్నారు. దీన్ని గుర్తించిన తెలుగు భాషాభిమానులు అమ్మ భాష ప్రాచుర్యానికి కంకణబద్ధులయ్యారు. భావితరాలను చైతన్యం చేస్తున్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి నేపథ్యంలో తెలుగు భాష పోషకులపై

'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం

మాతృభాషా పోషకులు

తెలుగు రచయితలు, పాఠకులకు వారధిగా తెలుగు సాహితీ వేదిక

కావలి, న్యూస్‌టుడే

తెలుగు భాష కమ్మనైన భాష. కానీ నేడు చులకనైపోయింది. పర భాషలపై మోజు పెంచుకుంటూ తెలుగు అక్షరాలు, పదాలు పలకడమే చిన్నచూపుగా చూస్తున్నారు. కమ్మనైన అమ్మ, నాన్న అనే మాటలకు బదులు మమ్మీ, డాడీలంటూ పిలుస్తూ భాషను చెరిపేస్తున్నారు. మార్కుల యావతో తెలుగు భాషను పక్కనపెట్టి సంస్కృతాన్ని తీసుకుంటున్నారు. దీంతో తెలుగు భాష భావితరాలకు కొత్త భాషగా మారే ప్రమాదం పొంచి ఉంది. ఈ తరుణంలో తెలుగు భాషను కాపాడాలని పలువురు కార్యక్రమాలు చేపడుతున్నారు. వీరిలో కావలిలో తెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతూ తెలుగు భాషపై చైతన్య కార్యక్రమాలు చేపడుతూ ఔన్నత్యాన్ని చాటుతున్నారు. పట్టణానికి చెందిన బెహరా సత్యనారాయణకు తెలుగు భాష అంటే ఎంతో ఇష్టం. కన్నతల్లి లాంటి భాష స్థానంలో పరాయి భాషల ప్రాబల్యాన్ని చూసి తట్టుకోలేకపోయారు. తల్లి భాషను కాపాడుకోవాలని కంకణం కట్టుకున్నారు. కవిసామ్రాట్ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ స్ఫూర్తితో తెలుగు సాహితీ వేదికను స్థాపించారు. తనతో పాటు కలిసి వచ్చే వారితో 2014 సెప్టెంబరు 10 తేదీన ఈ వేదికను ఏర్పాటుచేశారు. నాటి నుంచి తెలుగు భాష, సంస్కృతిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తనతోపాటు అనేక సంస్థలకు చెందిన వారిని భాగస్వామ్యం చేసుకుని విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలను లక్ష్యంగా చేసుకుని విద్యార్థులు తెలుగుభాష గొప్పతనం తెలుసుకునేలా చేస్తున్నారు. తెలుగు పండగలు, వేడుకలు సందర్భాల్లో తెలుగు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేస్తున్నారు. ఈసంస్థలో 80 మందికిపైగా సభ్యులు ఉన్నారు. అయితే కాళిదాసు విజయచంద్ర, మారుతీరామారావు, నాగరాజుశర్మ, నందనవనం శ్రీహరిరావు, పులి రజని, కుందుర్తి శ్రీనివాస్ తదితరులు లక్ష్మీనారాయణతో కలసి కార్యక్రమాలు నిర్వహించడంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

ఏడాదిలో చేపట్టే కార్యక్రమాలు

● ప్రభుత్వ పాఠశాలల్లో బాల సాహిత్యం పుస్తకాల పంపిణీ ● ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో మార్కుల కోసం సంస్కృత పాఠ్యాంశాన్ని తీసుకుంటున్నారు. దీంతో తెలుగును పూర్తిగా మరిచిపోయే పరిస్థితికి వచ్చారు. వీరికి కథాపఠనం అనే కార్యక్రమం ద్వారా తెలుగు సాహిత్యంపై అవగాహన కల్పిస్తున్నారు. కథల పుస్తకాలు చదివించి విద్యార్థులతో సమీక్షలు, అభిప్రాయాలు తెలుసుకుని బహుమతులు అందిస్తున్నారు. ● రచయితలు, పాఠకులకు తెలుగు సాహితి వేదిక మధ్య వారధిగా ఉంటూ రచయితలు రచించిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్నారు. రచయితలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. ప్రతి కార్యక్రమంలో 100 తెలుగు పుస్తకాలు అందిస్తున్నారు. ఇప్పటి వరకు నాలుగు వేల పుస్తకాలు పంపిణీ చేశారు. ● కవితోత్సవం పేరుతో వర్ధమాన కవులు, విద్యార్థులకు వేర్వేరుగా కవితల పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నారు. మంచి కవితలను ప్రచురించి ఆవిష్కరిస్తున్నారు. ● ప్రతి ఇంట్లో తెలుగు గ్రంథాలయం ఉండేలా పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికి 12 రచనలు ఆవిష్కరించాం ● తెలుగు కళలపై మక్కువ పెంచుకునేలా నాటిక పుస్తకాలు అందిస్తున్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తూ

భాషను బతికించుకోవాలి : బెహరా లక్ష్మీనారాయణ తెలుగు సాహితీ వేదిక

తెలుగుభాష బతికి ఉండాలంటే రాయడం, చదవడం అందరికి రావాలి. కానీ నేడు అమ్మ భాషనే మరిచిపోతుండడంతో భాష అంతరించి పోయే పరిస్థితి వచ్చింది. తెలుగు వినోదిని అనే కార్యక్రమం రూపకల్పన చేసి అచ్చ తెలుగు పదాలు, అంకెలు, చందస్సులతో కూడిన పుస్తక రచనలు జరుగుతున్నాయి. సమాజంలో అన్ని వర్గాల వారు ఇందుకు కలసి వస్తే భావితరాల వారికి అచ్చ తెలుగును అందిస్తాం.






వెలుగు రేడు


ఆంగ్ల పదాలు లేని మాట.. రాతలో ప్రావీణ్యం

భాషాభిమానం చాటుకుంటున్న తిక్కవరపు సుకుమార్‌రెడ్డి

న్యూస్‌టుడే, సాంస్కృతికం



ఆయన నిరాడంబరతకు మారు పేరు.. సమాజ సేవకు మరోపేరు. అయినా ఆయనకు తెలుగు అంటే భాషాభిమానం. అమ్మ భాషకు ప్రాణం పోస్తున్నారు. ఆయన నోట వెంట పర భాషా పదం పొరపాటున కూడా రాదు. మాతృ సమానమైన భాషకు ప్రాణం పోస్తున్నారు. ఆయనే నెల్లూరుకు చెందిన తిక్కవరపు సుకుమార్‌రెడ్డి. సామాజిక స్వచ్ఛంద కార్యకర్త స్ఫూర్తిదాయకమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. రక్తదానాన్ని చేయడమే కాదు. తొలినాళ్లలో రక్తదాన ఉద్యమాన్ని ముందుకు నడిపిన ఘనతను దక్కించుకున్నారు. 25 ఏళ్ల ప్రాయంలో రక్తదాన ఉద్యమంలో భాగస్వామిగా మారి ఇప్పటికీ రక్త దానం, నేత్రదానం, దేహ సమర్పణపై చైతన్యం చేస్తున్నారు. తెలుగులోనే మాట్లాడుతూ తెలుగులోనే రాస్తూ తెలుగు భాషా వైభవాన్ని చాటిచెబుతున్నారాయన. చిన్నతనం నుంచి తెలుగుపై ఉన్న మక్కువతో 66 ఏళ్ల వయసులో సైకిల్‌పై తిరుగుతూ తెలుగు భాషాభ్యున్నతికి కృషి చేస్తున్నారు. రాష్ట్ర పాలన, బోధన ఆంగ్లంలోనే సాగుతున్న రాష్ట్రం ఆంగ్లప్రదేశ్‌గా మారిపోయిందనే ఆవేదనతో ఆంగ్ల పదాలను వినియోగించకుండా తెలుగులోనే మాట్లాడడంలో ప్రావీణ్యాన్ని సంపాదించారు. అనివార్యమైన సందర్భాల్లో తప్ప ఆంగ్ల పదాలను మాట్లాడకనే ఆయన రోజువారీ జీవితాన్ని సాగిస్తున్నారు. తెలుగులోనే సంతకం చేస్తూ భాషాభిమానాన్ని చాటుకుంటున్నారు. ప్రత్యేకంగా కొన్ని ఆంగ్ల పదాలకు తెలుగు పదాలను రూపొందించారు. తెలుగు భాషోద్యమ సమితి జీవితకాల సభ్యుడిగా ఉంటూనే సింహపురి స్వచ్ఛంద రక్తదాతల బృందం, నెల్లూరు నేత్రదాన సంస్థ, పినాకిని దేహ సమర్పకుల సంస్థల ద్వారా సామాజిక సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. నేత్రదాన సంస్థ ద్వారా నేత్రాలను సేకరించే విధానంలో శిక్షణ పొంది స్వయంగా 225 కళ్లను సేకరించిన ఘనతను దక్కించుకున్నారు. ప్రస్తుతం రక్తదాన, నేత్రదాన భావప్రచారం కొనసాగిస్తూ దేహసమర్పణను చాటే కార్యక్రమాల్లో చురుగ్గా నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 17 దేహాలను వైద్య విద్యార్థుల ఉపయోగార్థం అందజేయడంతో పాటు దేహ సమర్పణ సంస్థలో 68 మందికి పైగా సభ్యులు చేర్పించారు. సన్మానాలకు దూరంగా ఉండే ఆయన్ను నెల్లూరు టౌన్‌హాల్ వందేళ్ల వేడుకల్లో సామాజిక సేవ.. తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చేతులమీదుగా పురమందిర కమిటీ సత్కరించింది.



టౌన్‌హాల్ వందేళ్ల వేడుకల్లో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం నుంచి పురస్కారం అందుకుంటున్న సుకుమార్‌రెడ్డి

వ్యక్తిగత కృషితోనే తెలుగు భాషకు జీవం : తిక్కవరపు సుకుమార్‌రెడ్డి

తెలుగు భాషాభివృద్ధి ప్రతిఒక్కరి వ్యక్తిగత కృషి ద్వారానే సాధ్యమవుతోంది. తెలుగు మాట్లాడే భాషగానే మిగిలిపోకుండా పరిరక్షించుకునేందుకు తల్లిదండ్రులు పిల్లలకు తెలుగులో విద్యను నేర్పించాల్సిన అవశ్యతక ఉంది. యువతకు తెలుగు పట్ల మక్కువను పెంపొందించాల్సిన బాధ్యత పెద్దలదే.

యువ తేజాలు



ఎం.రాజేష్



ఎస్.ప్రవీణ్‌కుమార్

సంగం, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన సంగం గ్రామానికి చెందిన ఇద్దరు యువ తెలుగు పండితులు తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు. సబ్బు ప్రవీణ్‌కుమార్ సంగంలోని జి.ప.ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. మాగం రాజేష్ దగదర్తి మండలంలోని దుండిగంలోని ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేస్తున్నారు. ప్రవీణ్‌కుమార్ పదోతరగతి చదువుతున్నప్పుడు తెలుగు పండితులు మల్లికార్జునశాస్త్రి, ఏ.సత్యనారాయణ అనే ఉపాధ్యాయులు తెలుగు భాషపై ఆసక్తి కల్పించారు. దీంతో అమ్మ భాషపై పట్టు సంపాదించారు. తెలుగులో ప్రత్యేక కోర్సులు చదివి తెలుగు పండితునిగా పనిచేస్తున్నారు. తెలుగు భాషపై విద్యార్థులకు పాఠ్యాంశాలను కరతలామలకంగా బోధించడంతోపాటు భాషలో సిద్ధహస్తులుగా చేస్తున్నారు. ఆయన దగ్గర తెలుగు భాష నేర్చుకున్న పలువురు విద్యార్థులు తెలుగు పండితులుగా ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రవీణ్‌కుమార్ తెలుగు సాహిత్యంపై అభిరుచితో పలుగ్రంథాలను అధ్యయనం చేశారు. ఎంఫిల్‌లో 'పాతికేళ్ల కథా సాహిత్యంలో సౌందర్యాత్మకత 1980-2005' అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని ఎస్వీ విశ్వవిద్యాలయంలో సమర్పించారు. ప్రస్తుతం 'కాశీభట్ల వేణుగోపాల్ నవలా సాహిత్యం- విశ్లేషణ' అనే అంశంపై ద్రవిడ విశ్వవిద్యాలయంలో పి.హెచ్.డి. చేస్తున్నారు. తెలుగు వెలుగు పుస్తకంలో కవిత్వాలు రచిస్తున్నారు.

పద్యరచన శిక్షణలో ఘనాపాఠి : దగదర్తి మండలంలోని దుండిగంలోని జి.ప.ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేస్తున్న మాగం రాజేష్ పద్య రచనలో పిల్లలకు శిక్షణ ఇవ్వడంలో సిద్ధహస్తుడిగా పేరుగడించారు. ఆయన పనిచేసే పాఠశాలలో విద్యార్థులకు తేటగీతి, ఆటవెలది పద్యాలు ఏవిధంగా రచించాలో బోధిస్తున్నారు. అందులో సిద్ధహస్తులుగా చేస్తున్నారు. 'ఈనాడు' ఆదివారం అనుబంధంలో ప్రచురితమయ్యే పదవినోదాన్ని క్రమం తప్పకుండా విద్యార్థులతో చేయిస్తుంటారు. కవులను పరిచయం చేయడంతోపాటు, ప్రతి రోజు జరిగే పాఠశాల అసెంబ్లీలో సుమతి, వేమన శతకాల పద్యాలు, సూక్తులను విద్యార్థులతో చెప్పిస్తుంటారు. విద్యార్థుల్లో లేఖన నైపుణ్యం పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. శబ్దరత్నాకరంలో అర్థాలపై తర్ఫీదు ఇస్తున్నారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తూ భాషాభిమానిగా గుర్తింపు పొందారు.

చైతన్యమూర్తి

విద్యార్థులకు పద్యాల్లో తర్ఫీదు

వెంకటగిరి , న్యూస్‌టుడే

నియోజకవర్గ కేంద్రమైన వెంకటగిరికి చెందిన సుంకర రవికి తెలుగంటే ప్రాణం. అందుకే తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు. తెలుగు పద్యాలు, గీతాలు, దేశ నాయకుల జీవిత చరిత్రలు, వివేకానందుని సూక్తులు, తెలుగు సామెతలు, కథలు సేకరించి భాషాభివృద్ధికి పాటుపడుతున్నారు. ప్రైవేటు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన ఒక్కో విద్యార్థికి 100 శతక పద్యాలు నేర్పిస్తున్నారు. వేమన, సుమతి, భాస్కర శతకాలు నేర్పిస్తున్నారు. బాలికలకు కూడా ప్రత్యేకంగా పద్యాలు నేర్పిస్తున్నారు. ప్రణతి సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థను స్థాపించి భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఏటా ఉగాది రోజు తెలుగు పద్యాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నారు. భగవద్గీత శ్లోకాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నారు. మూడేళ్లుగా ఉగాది రోజు సభ నిర్వహించి చిన్నారులు నేర్చుకున్న పద్యాలు వినిపిస్తున్నారు. తెలుగు భాష దినోత్సవం ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. కవులకు సత్కారం చేస్తున్నారు. ఇప్పటి వరకు తెలుగు భాషాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వందలాది మంది విద్యార్థులకు వేమన, సుమతి శతక పద్యాల పుస్తకాలను ఉచితంగా అందజేశారు.



శతక పద్యాలు నేర్చుకున్న వారికి సత్కారం

పద్యాలతో భాష మెరుగు

సుంకర రవి, ప్రణతి సేవా సంస్థ, వెంకటగిరి

తెలుగు పద్యాల పఠనంతో భాష మెరుగుపడుతోంది. శతక పద్యాలతో ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరగడమే కాకుండా భాషా పరిజ్ఞానం పెరుగుతోంది. ప్రతి విద్యార్థి వంద పద్యాలు వల్లించేలా తర్ఫీదు ఇస్తున్నాను. ప్రతి అదివారం సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే బాల వికాస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు తెలుగు భాషాభివృద్ధిపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నాను.



తెలుగు భాషకు అన్యాయం జరగరాదు

– జిల్లా శ్రీనివాసులు, తెలుగు ధ్యాన పీఠం అధ్యక్షులు

తెలుగుభాషకు అన్యాయం జరగకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలి. ప్రాచీన భాష హోదా కలిగిన తెలుగు ప్రాభవాన్ని చాటడాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. తెలుగు కళలు, ఆటలు, సంప్రదాయాలు, పద్ధతులు విద్యారంగం ద్వారా భావితరాలకు అందించాలి. దీన్ని ప్రభుత్వం తప్పనిసరి చేయాలి.



బోర్డులపై ఆంగ్ల పేర్లు దర్శనమిస్తున్నా చర్యలేవి?

– కాళిదాసు విజయచంద్ర, ఉపాధ్యాయుడు

గతంలో సంస్థలు, కార్యాలయాలు, వ్యాపార దుకాణాలు, వాహనాలపై ఎలాంటి అంగ్ల పేర్లు ఉండకూడదని ప్రభుత్వాలు ఆదేశాలిచ్చాయి. అప్పట్లో నానా హడావిడి చేసిన ప్రభుత్వాధికారులు తరువాత మరిచి పోయారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా తెలుగు కంటే అధికంగా ఆంగ్లంలోనే పేర్లు దర్శనమిస్తున్నాయి. ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ ఆచరణలో చూపించడం లేదు.



తెలుగు మాధ్యమంలో బోధన తప్పనిసరి కావాలి

– బద్దిపూడి శీనయ్య, జిల్లా తెలుగు భాషోద్యమ సమితి ప్రధాన కార్యదర్శి

పాఠశాల స్థాయిలో విద్యాభ్యాసం తెలుగు మాధ్యమం తప్పనిసరి చేయాలి. దీంతో భాష పట్ల అవగాహన, అభిమానం పెరుగుతోంది. ప్రస్తుతం ఉన్న విద్యావిధానం తెలుగుకు ప్రాధాన్యం తగ్గించేలా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభిస్తున్నారు. దీంతో తెలుగు ప్రాధాన్యం కోల్పోతోంది. వీలైనంత త్వరగా తెలుగు భాష ప్రాధికార సంస్థ చట్టం అమలులోకి తీసుకురావాలి. తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులకు రిజర్వేషన్లు కల్పించాలి. తెలుగు భాష పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టినప్పుడే గిడుగు రామ్మూర్తికి నిజమైన నివాళి.



అమ్మ, నాన్న అని తెలుగులోనే పిలుస్తున్నా: డి.రిషిత, విద్యార్థిని

మాతృ భాష తెలుగు అంటే నాకు చాలా ఇష్టం. మా ఇంట్లో మా తల్లిదండ్రులను అమ్మ, నాన్న అనే పిలుస్తున్నా. తెలుగు భాష ద్వారానే మిగిలిన భాషలు సులభంగా నేర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. చదువు పూర్తయ్యే వరకు రెండో పాఠ్యాంశంగా తెలుగును తీసుకుంటా.





అక్క బాటలో నడిచేద్దామా!



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం
- భర్తృహరి

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!


కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- **బి. రామారావు,** నిజామాబాద్

ఎవరు భిన్నం?

a 

b 

c 

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క ☐
2. Dream క ☐
3. Elephant క ☐
4. Eye క ☐
5. Frog క ☐
6. Stick క ☐
7. Story క ☐
8. Pen క ☐

- **కె.గోపాల పిళ్లై,** సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

- గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K


ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?
- **షేక్ బికారి,** హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- **ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు,** హైదరాబాద్

జవాబులు: ఒకే ఒకటి: 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం : a

హాజరు ఇష్టారాజ్యం

మండలకేంద్రమైన దుత్తలూరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 72 మంది, ద్వితీయ సంవత్సరంలో 68 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరి హాజరుకు తప్పనిసరిగా బయోమెట్రిక్ యంత్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. కళాశాల ప్రారంభమై రెండున్నర నెలలు దాటినా ఇప్పటివరకు అక్కడ ఎలాంటి యంత్రం ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థుల హాజరు ఆగమ్యగోచరంగా మారింది.

నెల్లూరు పట్టణంలోని కేవీసీ జూనియర్ కళాశాలల్లో 10 కోర్సులకు సంబంధించి మొత్తం వెయ్యి మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి అధికారులు బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేయాలి.

విడవలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎనిమిది కోర్సులకు సంబంధించి మొత్తం 800 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక్కడ కూడా ఇప్పటివరకు ఎలాంటి బయోమెట్రిక్ యంత్రాలను అధికారులు ఏర్పాటు చేయలేదు.

ఉదయగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా జిల్లా అధికారులు ఎలాంటి యంత్రం ఏర్పాటు చేయలేదు. ఇక్కడ మొత్తం 114 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రథమ ఏడాదిలో 62 మంది, ద్వితీయ సంవత్సరంలో 52 మంది ఉన్నారు. ఈ కళాశాలలో రెండు బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసి వీరికి బయోమెట్రిక్ యంత్రం ద్వారా ప్రతి రోజూ హాజరు తీసుకోవాల్సి ఉంది.

నెల్లూరులోని డీకేడబ్ల్యు కళాశాలలో మొత్తం 2500 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. ఈ కళాశాలలో ఏర్పాటు చేయడానికి నాలుగు బయోమెట్రిక్ యంత్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. కళాశాలకు యంత్రాలు వచ్చినా ఇప్పటివరకు వాటిని అధికారులు ఏర్పాటు చేసిన దాఖలాల్లేవు. అవి ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి.

కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 160 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రభుత్వ ఉత్వర్వుల మేరకు ప్రతి వంద మంది విద్యార్థులకు ఒక బయోమెట్రిక్ యంత్రం తప్పనిసరిగా ఉండాలి. ఈ కళాశాలలో కేవలం ఒకటి మాత్రమే ఏర్పాటు చేశారు.

నెల్లూరు నగరంలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ప్రథమ ఇంటర్‌లో మూడు బ్యాచ్‌ల్లో కలిపి 210 మంది, ద్వితీయ ఏడాది ఇంటర్‌లో 180 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి ఈ కళాశాలలో నాలుగు బయోమెట్రిక్ యంత్రాలను ఆ కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. ఒక్కటంటే ఒక్కటి కూడా ఏర్పాటు చేసుకోలేదు.



బయోమెట్రిక్ యంత్రం వినియోగం

జూనియర్ కళాశాలల్లో కనిపించని బయోమెట్రిక్ యంత్రాలు

యాజమాన్యాల మీనమేషాలు ● ఇంటర్ బోర్డు ఆదేశాలు బేఖాతరు

న్యూస్‌టుడే, దుత్తలూరు, నెల్లూరు(విద్య)

జిల్లాలో మొత్తం 60 ప్రభుత్వ, 120 ప్రైవేటు కళాశాలలున్నాయి. అవికాక గుర్తింపు లేని కళాశాలలూ ఎక్కువగానే ఉన్నాయి. వీటిల్లో సుమారు 85 వేల మంది వరకు విద్యార్థులు ఇంటర్ చదువుకుంటున్నారు. ఈ ఏడాది వేసవి సెలవుల అనంతరం జూన్ ఒకటి నుంచి జిల్లాలో కళాశాలలు పునఃప్రారంభమయ్యాయి. కళాశాలలకు ముందు నుంచే ప్రతి కళాశాలలో ప్రతి వంద మందికి ఒక బయోమెట్రిక్ యంత్రం వంతున ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. ప్రభుత్వ కళాశాలల్లో యంత్రాలను ప్రభుత్వమే అందజేస్తుందని, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో ఆయా కళాశాలల యాజమాన్యాలే ఏర్పాటు చేసుకోవాలని ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఒకానొక సందర్భంలో బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసుకోవడంలో యాజమాన్యాలు నిరాకరిస్తే కళాశాలల గుర్తింపును రద్దు చేస్తామని కూడా హెచ్చరించారు. ప్రారంభంలో వీటి ఏర్పాటు విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామన్న బోర్డు అధికారులు ప్రస్తుతం నోరు మెదపటంలేదు.

విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉపకార వేతనాల్లో అక్రమాలు. ప్రైవేటు కళాశాలల్లో జరుగుతున్న బోగస్ హాజరును నివారించేందుకు ఈ ఏడాది నుంచి జిల్లాలోని అన్నీ ఇంటర్ కళాశాలల్లో అమలు చేస్తామన్నా ఇంటర్ బోర్డు మాటలకు కేవలం ప్రకటనలకే పరిమితమైంది. కళాశాలల ప్రారంభంలో చూపించిన ఆర్భాటం తరువాత చూపించకపోవడంతో కళాశాలల్లో మచ్చుకైనా బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తున్న దాఖలాల్లేవు.

42 కళాశాలల్లో అరకొరగా..

జిల్లాలో 60 ప్రభుత్వ జూనియర్ కళాశాలలుండగా వాటిలో కేవలం పది కళాశాలల్లో, 120 ప్రైవేటు కళాశాలలుండగా కేవలం 32 కళాశాలల్లో మాత్రమే అరకొరగా అమలు చేస్తున్నారు. బయోమెట్రిక్ అమలు చేస్తున్న కళాశాలల్లో కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు అమలు కావటంలేదు. ప్రతి వంద మంది విద్యార్థులకు తప్పనిసరిగా ఒక బయోమెట్రిక్ యంత్రం ఉండాలి. 200 నుంచి 300 వరకు విద్యార్థులున్నా కళాశాలలు సైతం కేవలం ఒక బయోమెట్రిక్ యంత్రాన్ని మాత్రమే అమలు చేస్తున్నారు.

అధికారులు ఏం చేస్తున్నట్లు?

జిల్లాలోని ఏదైనా కళాశాలల్లో బయోమెట్రిక్ హాజరు అమలు చేయకపోతే దానికి జిల్లా ఆర్ఐవో(ప్రాంతీయ పర్యవేక్షణాధికారి) బాధ్యులవుతారని ఇంటర్ బోర్డు గతంలో పేర్కొంది. ఇప్పటికీ అత్యధిక కళాశాలలు అసలు బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసుకోలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. చివరకు ఇంటర్ బోర్డు అధికారులు కూడా వాటి ఏర్పాటు విషయంలో కఠినంగా వ్యవహరించకపోవడంతో జిల్లాలో అత్యధిక కళాశాలల్లో వీటిని ఏర్పాటు చేసిన దాఖలాల్లేవు. ప్రైవేటు కళాశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.



కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు



డీకేడబ్ల్యు కళాశాలలో నిరుపయోగంగా ఉన్న పరికరాలు

ఇంకా మాన్యువల్‌లోనే..

ప్రభుత్వ నిబంధనల మేరకు బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసుకుంటే తమకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని భావించిన కొన్ని కళాశాలల యాజమాన్యాలు బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసుకోకుండా ఇంకా మాన్యువల్‌లోనే హాజరును తీసుకుంటున్నారు. గతంలో ఉపకార వేతనాలకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు కూడా కొన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోయినా ఉపకార వేతనాలపై కన్నేసి వారికి ఉపకార వేతనాలకు సిఫార్సు చేసేవారు. దీనిని నివారించడానికి బయోమెట్రిక్ విధానం తప్పనిసరి అని భావించింది. బయోమెట్రిక్ హాజరు లేకుండా ఏ ఒక్క కళాశాల నుంచి ఉపకార వేతనాలకు దరఖాస్తులు స్వీకరించకూడదని, అదేవిధంగా పరీక్షల నిర్వహణకు నామినల్ రోల్స్‌కు కూడా సిఫార్సు చేయవద్దని ఇంటర్ బోర్డు జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలున్నాయి.

తప్పనిసరిగా యంత్రాలు ఉండాలి
బాబుజాకబ్, ఆర్ఐవో

ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు ప్రతి జూనియర్ కళాశాలలో తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలి. ఇప్పటివరకు 10 ప్రభుత్వ, 32 ప్రైవేటు కళాశాలల్లో మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన కళాశాలలు ఈనెల 31లోగా కచ్చితంగా బయోమెట్రిక్ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి. పరికరాలను ఏర్పాటు చేసుకోకపోతే ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అంతర్రాష్ట్ర చందనం స్మగ్లర్ల అరెస్టు



స్మగ్లర్ల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రామకృష్ణ

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: అటవీ, పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్న ఎర్రచందన స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు. జిల్లాలోని మూడు ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్సు జరిపిన దాడుల్లో 1.1టన్నుల ఎర్రచందనం దుంగలు, రెండు నాటు తుపాకులు, 11 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సోమవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాపూరు, కలువాయి, అనంతసాగరం ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్సు బృందం దాడులు చేపట్టిందన్నారు. ఈ దాడుల్లో ఏడు ఫారెస్టు కేసులు, ఎనిమిది పోలీసు కేసులు నమోదై తప్పించుకుని తిరుగుతున్న సంగటి సుబ్బయ్య, దాదినేని సుబ్బయ్యలను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరితో పాటు రాపూరు పోలీసు స్టేషన్ పరిధిలో కె.నరసింహులు, సంగటి ప్రతాప్, మేకల కోటేశ్వరరావు, కనగిరి పెద్ద నారాయణ, జెర్రిపోతు శ్రీనివాసులు, పల్లిపల్లి వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి రామకృష్ణ, బట్టు నాగయ్యలను అదుపులోకి తీసుకున్నారు. కలువాయి పోలీసు స్టేషన్ పరిధిలోని తిరుపతి పెంచల స్వామి, గుర్రాల వెంకటేశ్వర్లు, సంగటి మహేంద్ర, వల్లెపు వెంకటేశ్వర్లు, చల్ల నాగేశ్వరరావు, పొత్తల వెంకయ్య, అనంతసాగరం పరిధిలో మన్నూరు బాబు నాయుడు, మంగళపురి వెంకటేష్, సర్వేపల్లి శివ, పూజారి చంద్రయ్య, టంగుటూరు పద్మనాభాచారి, రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన వారు అధికంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో రూ.కోటి విలువైన ఎర్రచందనంతో పాటు 19 మంది కూలీలు, మేస్త్రీలు, రెండు నాటు తుపాకులు, రెండు ట్రాక్టర్లు, ఆటో, కారు, ఏడు ద్విచక్ర వాహనాలు, 13 సెల్‌ఫోన్లు, 20 గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సమయంలో పలువురు పోలీసులపై రాళ్లతో దాడులు చేశారని, ప్రస్తుతం వారిలో కొందరు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. వీరందరిపై అటవీ చట్టం కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా స్మగ్లర్లను పట్టుకునేందుకు కృషి చేసిన టాస్క్‌ఫోర్సు అధికారులను ఎస్పీ అభినందనలు తెలిపారు. వారికి రివార్డులు ప్రకటించారు. సమావేశంలో ఓఎస్‌డీ విఠలేశ్వర రావు, సీఐ, ఎస్సైలు ఉన్నారు.



స్వాధీనం చేసుకున్న తుపాకీని పరిశీలిస్తున్న ఎస్పీ

విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల ప్రదర్శన: సమ్మె నోటీసు

నెల్లూరు(విద్యుత్)న్యూస్‌టుడే: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై పలు మార్లు ఉన్నతాధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదని దీంతో సెప్టెంబరు 30 నుంచి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించుకున్నట్లు విద్యుత్తు ఒప్పంద కార్మికులు సోమవారం ఎస్ఈ విజయకుమార్‌రెడ్డికి సమ్మె నోటీసు అందచేశారు. సెప్టెంబరు 30తేదీలోపల తమ డిమాండ్లు పరిష్కారం కాకపోతే సమ్మె తప్పదని నోటీసులో పేర్కొన్నారు. అంతకు ముందు నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానం నుంచి నిరసన ప్రదర్శన చేపట్టారు. కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను విద్యుత్తు అధికారులు అనేక సంవత్సరాలుగా పరిగణనలోకి తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

తూ.కొ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టరుగా శ్యాముల రాజు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: తూనికలు కొలతల శాఖ నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టరుగా శ్యాముల రాజును నియమించారు. ఆ స్థానంలో ఉన్న లిల్లీ విజయవాడ జిల్లా ఇన్‌స్పెక్టరుగా పదోన్నతిపై వెళ్లారు. ఇక్కడ ఇన్‌స్పెక్టరుగా ఉన్న శ్యాముల రాజునే జిల్లా ఇన్‌ఛార్జిగా నియమించారు.

నీటిపారుదల శాఖ ఉద్యోగుల జిల్లా నూతన కార్యవర్గం

నెల్లూరు(ఇరిగేషన్)న్యూస్‌టుడే: నీటిపారుదల సర్కిల్ నూతన కార్యవర్గం సోమవారం ఎంపికైంది. నెల్లూరు సంఘం కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులను ఆ శాఖ ఇంజనీర్లు అభినందించారు. గౌరవ అధ్యక్షులుగా కానుబోయిన సుధాకర్‌రావు, జిల్లా అధ్యక్షులుగా పి. చిన్నయ్య, సహా అధ్యక్షులుగా టి. మస్తానయ్య, ఉపాధ్యక్షులుగా ఎ. రామబ్రహ్మం, ఎ. మస్తానయ్య, కార్యదర్శులుగా మరో ఇద్దరు ఎంపికయ్యారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **బిల్లా,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.


మినుములో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

మినుమును వర్షాకాలం, చలికాలం, వేసవిలోనే కాక రెండు కాలాల మధ్య కూడా సాగు చేస్తున్నారు. చెరకు, పత్తి, పెసర, సోయా, వేరుశనగ, మామిడి, నిమ్మ జాతి పండ్ల తోటల్లో తొలి దశలో అంతర పంటగా మినుమును సాగు చేయడం ద్వారా భూసార పరిరక్షణతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చు. మినుములో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలను మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.


చీడలు

కాండపు ఈగ: లార్వా దశ పురుగు కాండంలోకి చేరి తినటం వలన మొక్క ఎండిపోతుంది. ఎక్కువగా తొలకరి పంటపై ఆశిస్తుంది. దీని నివారణకు మోనోక్రోటాఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మరుకా మచ్చల పురుగు: ఇది మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారయ్యేటప్పుడు కాయలను దగ్గరకు చేర్చి గూడుగా కట్టి కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తినటం వలన పంటకు ఎక్కువ నష్టం కల్గిస్తుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా నొవాల్యూరాన్ 1 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



మినుము ఆకుపై లద్దెపురుగు



కాయపై మరుకా మచ్చల పురుగు

తెల్లదోమ: ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమొజాయిక్ వైరస్ వ్యాధిని కూడా వ్యాప్తి చేస్తాయి. వీటి నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు: ఈ పురుగులు ఆకుల్లో పచ్చని పదార్థాన్ని గీరి తినటం వలన ఆకులు తెల్లగా కనిపిస్తాయి. ఆకులకు రంధ్రాలు చేసి ఆకులను పూర్తిగాను, పువ్వులను పిందెలను కూడా తింటాయి. ఈ పురుగులు రాత్రిపూట ఎక్కువగా తింటూ, పగలు మొక్కల మొదళ్లలోను, భూమి నెర్రెలలోను చేరుతాయి.

నివారణకు..

★ గుడ్ల సముదాయాలను ఏరివేయాలి.
★ జల్లెడగా మారి పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి కాల్చివేయాలి.
★ ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలి.
★ ఎకరాకు ఎన్.పి.వి. 200 ఎల్.ఈ. ద్రావణాన్ని సాయకాలం వేళ పిచికారి చేయాలి.
★ పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పొలంలో విషపు 'ఎర' ముద్దల్ని వెదజల్లాలి. ఎకరాకు మోనోక్రోటాఫాస్ 500 మి.లీ లేదా క్లోరిపైరిపాస్ 500 మి.లీ., 5 కిలోలు తవుడు, అర కిలో బెల్లం పరిపడ నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం సమయంలో వెదజల్లాలి.

తెగుళ్లు..

ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో పెద్ద మచ్చలు వలయాకారంగా మారుతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాములు మాంకోజెబ్ లేదా 3 గ్రా. కాపర్ అక్సీక్లోరైడ్‌ను 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. కాబట్టి పంటపై మందులు వాడి నివారించడం లాభసాటి కాదు. ఈ తెగులును తట్టుకొనే రకాలను ఎంపిక చేసి సాగుచేయాలి. పంట మార్పిడి చేసుకోవాలి.

పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్): ఈ తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్నచిన్న గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు 3 గ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

తుప్పు లేదా కుంకుమ తెగులు: పైరు పూత దశలో ఈ తెగులు లక్షణాలు కనిపిస్తాయి. ఆకు ఉపరితలం పైన లేత పసుపు వర్ణం గల గుండ్రని చిన్న మచ్చలు ఉంటాయి. తర్వాత కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ + 1 గ్రా. బైలటాన్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. – న్యూస్‌టుడే, హాలహర్వి

అధికారుల నిర్లక్ష్యం.. అన్నదాతకు శాపం

సాగునీటిలో రొయ్యల శుద్ధి నీరు ● ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని వాపోతున్న రైతులు


రొయ్యల కర్మాగారాల నుంచి వచ్చే కలుషిత జలాలు

వ్యాపారుల స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నారు. పరిశ్రమల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. మామూళ్లు మరిగిన అధికారులు చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీంతో పంట కాలువల్లో నీరు కలుషితమవుతోంది. ఫలితంగా పంట ఉత్పత్తులు హానికరంగా మారుతున్నాయి. ఈనీటి కారణంగా ప్రజలు వ్యాధులకు గురవుతున్నారు. అయినా అధికారులు చర్యలకు ఉపక్రమించడం లేదు. ఇదీ జిల్లాలోని రొయ్యల కర్మాగారాల యజమానుల నిర్వాకం. ఈపరిస్థితి జిల్లా కేంద్రమైన నెల్లూరు శివారు ప్రాంతాలతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో రొయ్యల కర్మాగారాలు ఉన్నాయి. వీటి నుంచి వచ్చే నీరు నేరుగా పంట కాలువల్లో కలుస్తోంది. ఈ సమస్య ఇందుకూరుపేట, నెల్లూరుగ్రామీణం, టీపీ గూడూరు మండలాల్లోకి సాగునీరందిస్తున్న జాఫర్‌సాహెబ్ కెనాల్‌లో నెలకొంది. దీనిపై ప్రజలు ఆందోళనలు చేస్తున్నా అధికారులకు చీమకుట్టినట్లయినా లేదు.

న్యూస్‌టుడే, డేవిస్‌పేట(ఇందుకూరుపేట)

రొయ్యల కర్మాగారాల్లో కలుషిత జలాలను సాగునీటి కాలువల్లోకి వదిలేస్తుండడంతో పంటలకు ఈ నీరు సరఫరా అవుతోంది. దీంతో పంట ఉత్పత్తులు విషతుల్యంగా మారుతున్నాయి. నెల్లూరు నగర శివారులో ఉన్న నాలుగు రొయ్యల కర్మాగారాల నుంచి వచ్చే ఈ కలుషిత జలాలతో వేలాది ఎకరాల పంట నష్టపోతున్నామని రైతులు ఆందోళన చేస్తున్నారు. జిల్లా కలెక్టర్‌కు, ప్రజాప్రతినిధులకు ఎన్నోమార్లు ఫిర్యాదుచేశారు. అయినా అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు. కలుషిత జలాలను నేరుగా పంట కాలువలకు వదిలేస్తున్నారు. మండలంలోని డేవిస్‌పేట, నారాయణరెడ్డిపేటలో నాలుగు రొయ్యలను శుద్ధిచేసే కర్మాగారాలు ఉన్నాయి. వీటిలో నాలుగు వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ కర్మాగారాల్లో రోజుకు 100 నుంచి 150 టన్నుల రొయ్యలను శుద్ధిచేసి ప్యాకింగ్ చేస్తారు. వీటి నుంచి వచ్చే వ్యర్థ జలాలు, రసాయనాలను పారుదల కాలువల్లోకి వదిలేస్తున్నారు. ఈ విషయమై రైతులు ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. పోరాటాలు చేసినా ఫలితం లేదు. పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా అధికారులు మామూళ్లు తీసుకొని వదిలేస్తున్నారు. దీంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇటీవలే సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ కర్మాగారాల ఎదుట ఆందోళన నిర్వహించినా యాజమాన్యాలు కించెత్తు కూడా చలించలేదు. న్యాయం చేయాల్సిన ఉన్నతాధికారులు మౌనం వహించడంపై రైతులు మండిపడుతున్నారు. ఈ కార్మాగారాల్లో ఒకటి నెల్లూరు నగరానికి చెందిన ఒక ఉన్నత పదవిలో ఉన్న ప్రజాప్రతినిధిది కావడంతో అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.

పచ్చదనానికి చేటు

రొయ్యల శుద్ధి కర్మాగారాల్లో నుంచి వచ్చే నీరు కలవడంతో సాగునీరు కలుషితమవుతోంది. ఈనీరు నేరుగా పంటలకు సరఫరా అవుతోంది. ఇందుకూరుపేట, జగదేవిపేట, డేవిస్‌పేట, నరసాపురం, పొట్లపూడి, కొత్తూరు, రావూరు, తదితర గ్రామాల్లో కలుషిత నీరు సాగునీటితో కలిసి రావడంతో పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గిపోతోంది. ఏటా అయిదు వేల ఎకరాలకు పైగా పంటలు రైతులు నష్టపోతున్నారు. నిబంధనల ప్రకారం కర్మాగారాల్లోని కలుషిత జలాలు తాగునీటి కాలువల్లోకి వదలడానికి వీల్లేదు. ఈనీటిని శుద్ధి చేసి ఇతర మార్గాల్లో తరలించాలి.


కాలువలో కలిసిన వ్యర్థాలు

నిద్రరోతున్న అధికారులు

రొయ్యల కర్మాగారాలపై అధికారులు పర్యవేక్షణ మరిచిపోయారు. రొయ్యల కర్మాగారాలు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పర్యవేక్షించాలి. రొయ్యల కర్మాగారాల్లో నుంచి వచ్చే నీటిని నీటిని నిబంధనల ప్రకారం శుద్ధి చేస్తున్నారా లేదా అని వీరు పరిశీలించాలి. ఇందుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుచేయాలి. కానీ ఇది ఈకర్మాగారాల్లో అమలుకావడం లేదు. పైగా వృథా నీటిని సమీపంలోని పంట కాలువలకు వదిలేస్తున్నారు. దీంతో అన్నదాతలు నష్టపోతున్నారు.

కలెక్టర్ స్పందిస్తేనే న్యాయం

- మన్నెంగి సూర్యనారాయణరెడ్డి, జగదేవిపేట



ఎన్నోమార్లు ఫిర్యాదులు, ఆందోళనలు చేశాం. అయినా అధికారులు కర్మాగారాల యజమానులపై చర్యలు తీసుకోవడం లేదు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే న్యాయం జరుగుతోంది.

పంటలు దెబ్బతింటున్నాయి

తాటి సుధాకర్‌రెడ్డి, జేజేపేట



గతంలో సాగునీటి కాలువల ద్వారా పంటలు బాగా పండాయి. ఈ కలుషిత జలాల కారణంగా పంటలు సరిగా పండడం లేదు. పెట్టిన పెట్టుబడి కూడా నష్టపోవాల్సి వస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలి.

రైతుల సమస్యలు పరిష్కరించలేని అధికారులెందుకు?

సన్నపరెడ్డి భాస్కర్‌రెడ్డి, జగదేవిపేట



సాగునీటి కాలువల్లో కలుషిత జలాలు కలవడంతో నష్టపోతున్నామని మొరపెట్టుకుంటున్నా అధికారులు స్పందించడం లేదు. రైతుల సమస్యలు తీర్చలేని అధికారులు ఎందుకు. మా బాధలు పట్టించుకోరా? ఏటా పెట్టుబడులు కోల్పోతున్నాం.

తెలుగుతమ్ముళ్ల సంబరాలు


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి మెజార్టీతో గెలుపొందడంతో జిల్లాలోని పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు సోమవారం రోడ్లపైకి వచ్చి సంబరాలు జరుపుకొన్నారు. నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాలవద్ద నాయకులు బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. నగర పార్టీ ఆధ్వర్యంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, మేయరు అబ్దుల్ అజీజ్‌ల పర్యవేక్షణలో స్థానిక ఆర్ఆర్ వీధిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ ప్రాంతం అంతా మార్మోగేలా బాణ సంచా పేల్చారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రతిపక్షనేత జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటికి తిరిగి తెదేపా ప్రభుత్వం, చంద్రబాబుపైన లేనిపోని దుష్ప్రచారం చేశారన్నారు. చివరకు ఆ ప్రజలే తగిన బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత జగన్, రోజా ఉన్నంత కాలం ఆ పార్టీ అధికారంలోకి రాలేదని గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్రం ఎన్ని కష్టాల్లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని, దీనిని నమ్మిన నంద్యాల ప్రజలు నిజాయతీకి పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు దర్శవరపు సుబ్బారావు, కార్పొరేటర్‌లు ఉచ్చి భువనేశ్వరిప్రసాద్, సత్య నాగేశ్వరరావు, మామిడాల మధు, నాయకులు మొయినుద్దీన్, కువ్వారపు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో...

నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సోమిరెడ్డి కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా అధికారప్రతినిధి జడ్. శివప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, రంగులు చల్లుకుని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారితోపాటు మైనార్టీ సీనియర్ నాయకులు మున్వర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ రాష్ట్ర ఛైర్మన్ కొండూరు పోలిశెట్టి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బి. మనోహర్‌రెడ్డి, తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పునబాక భూలక్ష్మి, జిల్లా అనుబంధ కమిటీల అధ్యక్షులు ఏలూరు రంగారావు, సుకుమార్, డాక్టర్ పెనేటి సునీల్‌కుమార్, దారా విజయ్‌బాబు, మాతంగి కృష్ణ, ఆసిఫ్‌బాషా, పావురాళ్ల రమేష్, చంద్రా రమేష్, చెంగలపట్టు శేఖర్, గంగినేని రమేష్, దండి విజయమ్మ, గంగోడి సుశీలమ్మ, శ్రీదేవి, వాణి, మల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు. * నగరమేయర్ అజీజ్ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు హరనాథపురం సెంటర్‌లో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. తెదేపా జెండాలతో నాయకులు నృత్యాలు చేశారు.


బాణసంచా కాలుస్తూ..

ఎస్ఎంసీ సభ్యులకు త్వరలో శిక్షణ తరగతులు : ఎస్ఎస్ఏ పీవో విశ్వనాథ్



సీతారామపురం, న్యూస్‌టుడే : జిల్లాలో పాఠశాల యాజమాన్య కమిటీలు సమర్థంగా పనిచేసేందుకు అన్ని చర్యలు తీసుకోనున్నట్లు సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ ఇ.విశ్వనాథ్ అన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీలు సక్రమంగా పనిచేయక ఉత్సవ కమిటీలుగా మిగలడంతో పాఠశాలల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదనే విషయమై 'ఈనాడు'లో సోమవారం 'ఓన మాలు నేర్వని నిర్లక్ష్యం!' శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ కథనంపై సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ విశ్వనాథ్ స్పందించి సీతారామపురం మండల విద్యావనరుల కేంద్రంలో 'న్యూస్‌టుడే' తో మాట్లాడారు. ప్రతి పాఠశాల సముదాయం స్థాయిలో ఎస్ఎంసీలకు జాబ్‌చార్టును రూపొందించి త్వరలో శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ప్రతినెల నిర్వహించే సమావేశంలో మినిట్స్ నిర్వహించి ఆ వివరాలు జిల్లా కార్యాలయానికి చేర్చాలని ఆదేశాలిస్తున్నామన్నారు. ప్రతినెల నిర్వహించే ఈ సమావేశాలను పర్యవేక్షించే బాధ్యతను ఆయా మండలాల ఎంఈవోలకు అప్పగిస్తున్నామని, వారిపై పర్యవేక్షణకు సెక్టోరియల్ అధికారులను నియమించి ప్రతినెలా నివేదికలను అందజేసేలా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. విద్యాసంవత్సరంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు ఎస్ఎంసీలు తీసుకునే నిర్ణయాలను ప్రామాణికంగా తీసుకుంటామన్నారు. నందిపాడు కేజీబీవీలో మొదటి అంతస్తుపనులను త్వరితగతిన పూర్తిచేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఎంసీ సమావేశాల అజెండా వివరాలతో ఎంపీడీవో, తహసీల్దారు, ఎంఈవోలతోపాటు అందరు ప్రజాప్రతినిధులకు అందజేసి రశీదులు తీసుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈవో మస్తాన్‌వలీ ఉన్నారు.

సోమశిలలో 10 టీఎంసీల నీటినిల్వ

సోమశిల, న్యూస్‌టుడే : పెన్నానది ఎగువ నుంచి సోమశిలకు వస్తున్న వరద ప్రవాహం కొనసాగుతోంది. జలాశయానికి సోమవారం 8 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చింది. దాంతో నీటినిల్వ 10 టీఎంసీలకు చేరింది. కడప జిల్లా చెన్నూరు వద్ద పెన్నానదిలో వరద తగ్గుతోంది. దాంతో జలాశయానికి వస్తున్న వరద నిలకడగా ఉంది. అల్పపీడనం ప్రభావంతో వర్షాలు పడే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ సూచించడంతో సోమశిలకు మరింత వరద జలాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం 83.601 మీటర్లు, 274.23 అడుగుల మేర నీటిమట్టం ఉంది. జలాశయం నుంచి 550 క్యూసెక్కుల నీరు పెన్నానది దిగువకు విడుదల చేస్తున్నారు.

వినాయకుడి లడ్డూ రూ.2 లక్షలు


లడ్డూని దక్కించుకున్న కోట రాధాకృష్ణారెడ్డి

నిడిముసలి(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: ఇందుకూరుపేట మండలంలోని నిడిముసలి గ్రామంలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద నిర్వాహకులు పెట్టిన 12 కిలోల లడ్డూకి సోమవారం రాత్రి వేలం నిర్వహించగా పలువురు పోటీ పడ్డారు. చివరికి అదే గ్రామానికి చెందిన కోట రాధాకృష్ణారెడ్డి అందరికన్న అధికంగా రూ.2 లక్షలకు పాడి దక్కించుకున్నారు. గత ఏడాది ఇక్కడే లడ్డు వేలం నిర్వహించగా రూ.1.82 లక్షలకు పాడారు. ఈఏడాది అదనంగా రూ.18 వేలు పెరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భక్తుల శరత్‌కుమార్‌రెడ్డి, లేబూరు సుకుమార్‌రెడ్డి, మంగళపూడి షణీక్‌రెడ్డి, కొండూరు కార్తీక్‌రెడ్డి, కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు చిరమన సుధాకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వినాయకుడి గ్రామోత్సవం నిర్వహించారు.

1న ఇసుజులో ట్రైనీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

తడ, న్యూస్‌టుడే: శ్రీసిటీలోని ఇసుజు పరిశ్రమలో ట్రైనీ ఉద్యోగాలకు (అప్రెంటీస్ షిప్) సెప్టెంబరు 1న ఇంటర్వ్యూలు జరగనున్నాయని హెచ్ఆర్ మేనేజరు శివకుమార్‌రెడ్డి తెలిపారు. 18-22 ఏళ్ల వయస్సు కలిగి, 2016-17 విద్యా సంవత్సరంలో మెకానికల్, ఆటోమొబైల్, ఈఈఈ, కెమికల్, విభాగాల్లో డిప్లొమా పూర్తిచేసిన యువకులు మాత్రమే ఇందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. సంబంధిత ధ్రువపత్రాలతో శ్రీసిటీలోని చెన్నై బిజినెస్ స్కూల్లో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని సూచించారు. ఏడాది శిక్షణలో నెలకు రూ.10 వేలు జీతంతో పాటు రాయితీపై భోజన, వాహన సదుపాయాలు ఉంటాయన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం:డీఎంహెచ్‌వో


మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వరసుందరం

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న క్రమంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వరసుందరం వైద్య సిబ్బందికి సూచించారు. నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో సోమవారం ఆశా కార్యకర్తలు, హెచ్‌ఏలు, ఏఎన్ఎంలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య సేవలను అందించడంలో ఏమాత్రం అశ్రద్ధ వహించినా కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

Junior Inter

STUDY PLAN

Physics

ప్రతిభ

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant $\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

(1–4: Core chapters in Physics)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle $(\Omega) = \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula

$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).

(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,

$\vec{v}$ → , $\vec{a}$ → (along X)

★ For an object which is slowing down

$\vec{v}$ → , $\vec{a}$ ← (along X)

★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. (10 × 2 = 20 marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. (6 × 4 = 24 marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. (8 × 2 =16 marks)

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration $\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_s.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/ her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**

2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).

(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).

(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).

(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేది: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**